


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 468 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 7 జూలై 2025 | వెల : 4/-





# సాదాబైనామా కొలిక్కి వచ్చేనా?

- సాదాబైనామాల కోసం 8.9 లక్షల దరఖాస్తులు
- క్రమబద్ధీకరిస్తే 20 లక్షల ఎకరాలకు పైగా పట్టాలు
- 40 శాతం దరఖాస్తులు సాదాబైనామాల క్రమబద్ధీకరణ పైనే
- భూభారతి చట్టంలో పలు సెక్షన్లు చేర్చిన ప్రభుత్వం
- కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని రెవెన్యూ శాఖ నిర్ణయం

సాదాబైనామాల క్రమబద్ధీకరణ కోసం లక్షల మంది ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో భూసమస్యల పరిష్కారం కోసం 8.90 లక్షల దరఖాస్తులు అందాయి. ఇందులో 40శాతం వరకు సాదాబైనామాల క్రమబద్ధీకరణకు సంబంధించినవే ఉన్నాయి. వీటిని క్రమబద్ధీకరిస్తే 20 లక్షల ఎకరాలకు పట్టాలు రానున్నాయి. న్యాయస్థానంలో కేసు ఉండటంతో ఉత్తర్వుల కోసం రెవెన్యూశాఖ నిరీక్షిస్తోంది.


8.90 లక్షల మంది దరఖాస్తు : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 8.90 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 40 శాతం దరఖాస్తులు సాదాబైనామాల క్రమబద్ధీకరణపైనే ఉన్నాయి. కొత్త రెవెన్యూ చట్టం భూభారతిలో. క్రమబద్ధీకరణకు పలు సెక్షన్లను చేర్చడంతో బాధితులు ఆశతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 2016లో తొలిసారి సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేపట్టారు. 2014 జూన్‌కు ముందు జరిగిన ఒప్పందాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ సంవత్సరం 11.19 లక్షల మంది అన్నదాతలు దరఖాస్తు చేయగా వారిలో 6.18 లక్షల మందిని అర్హులుగా గుర్తించి పట్టాలు పంపిణీ చేశారు. 2020లో మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించింది. కాగా ఆ సంవత్సరం అక్టోబరు 12 నుంచి 30

- మిగతా3లో




## బిహార్ గూండాల రాజ్యంగా మారిపోయింది

- నేడు బిహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో నివసిస్తోంది
- రాష్ట్రంలో నేరాలు జరగడమనేది సాధారణంగా మారిపోయింది
- వీటిని నిర్మూలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## రఫేల్ యుద్ధ విమానాలకు వ్యతిరేకంగా చైనా దుష్ప్రచారం..!

- ఫ్రెంచ్ ఇంటెలిజెన్స్ నివేదిక..!
- ఫ్రెంచ్ యుద్ధ విమానాల సామర్థ్యంపై సందేహాలను లేవనెత్తేందుకు ప్రయత్నిస్తోంది
- చైనా తమ యుద్ధ విమానాలు రఫేల్ కంటే మెరుగైన ప్రదర్శన చేసినట్లుగా డ్రాగన్ దేశం ప్రచారం



## హిమాచల్‌లో 75 మరణాలు..

- వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధింపు
- పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం
- హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క రోజులో 115-204 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఇల్లు లేని పేదల బాధలను అర్థం చేసుకొని ప్రజా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో తొలి ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర లేదు
- రాష్ట్రంలో 1.20కోట్ల కుటుంబాలు ఉంటే.. 93లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ

ఖమ్మం

పేదల సొంతింటి కల సాకారం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే సాధ్యమవుతుందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలో సొంత నియోజకవర్గం మధిరలో పర్యటించిన ఆయన.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదల బాధలను అర్థం చేసుకొని ప్రజా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో తొలి ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. రాష్ట్రంలో 1.20కోట్ల కుటుంబాలు ఉంటే.. 93లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. రూ.8వేల కోట్లతో నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల

- మిగతా3లో



## అన్ని వర్గాలను వంచించిన చరిత్ర భాజపాది

- సీఎం రేవంత్‌కు భాజపా లేఖ.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్
- “11ఏళ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా దేశ ప్రజలను అడుగడుగునా వంచించింది
- గత 3 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధాని విస్మరించి ప్రజల ఆశలపై నీళ్లు చల్లారు
- వాగ్దానాలతో ఊదరగొట్టడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం, అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మీరు చేసిందేమీ లేదు.
- రైతులు, యువకులు, మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ.. ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది.

## నీళ్ల విలువ తెలియని వ్యక్తులా మన నాయకులు

- కాళేశ్వరం బటన్ నొక్కితే నీరు వచ్చే పరిస్థితి ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?
- ‘కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతీరోజు ఏ నదిలో ఎంత నీరు ఉందో తెలుసుకునేవారు
- కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వాటిని విస్మరిస్తోంది
- నీళ్ల విలువ తెలియని నాయకులు మనకు పాలకులుగా ఉన్నారు.
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



తెలంగాణభవన్

నీళ్ల విలువ తెలియని నాయకులు తెలంగాణలో పాలన చేస్తున్నారని మండిపడ్డారు మాజీ మంత్రి హరీష్ రావు. కాళేశ్వరం బటన్ నొక్కితే నీరు వచ్చే పరిస్థితి ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. మోటర్లు ఆన్ చేయని పక్షంలో రైతులతో కన్నెపల్లి వైపు కదులుతామని హరీష్ రావు హెచ్చరించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్

- మిగతా3లో



## రాజకీయ రంగంలోకి ఎలాన్ మస్క్

- పార్టీ గుర్తును రెండు తలల పాము మీమ్
- ది అమెరికా పార్టీ’ అనే పేరుతో మూడో రాజకీయ శక్తిని ప్రకటించిన మస్క్
- త్వరలోనే పార్టీ లోగో ప్రకటన

## రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదు

- రైతుకు బస్తా ఎరువు ఇవ్వలేని స్థితి ఎందుకుంది..
- రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకుందో రైతులకు వివరించాలి
- కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం




హైదరాబాద్

రాష్ట్రంలో ఎరువుల కొరత నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదు.. కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువొచ్చిందని అన్నారు. మీరు అడిగినట్టు ఆధార్ కార్డులు ఇచ్చినా, రైతుకి కనీసం బస్తా ఎరువు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం

- మిగతా3లో

# ఫిట్నెస్ పూర్తయిన బస్సులను నడిపిస్తున్న శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్

కరస్పాండెంట్ పులబోయిన నాగరాజును ప్రశ్నించని విద్యార్థుల తల్లిదండ్రులు.
నిజాలను రాసిన "సూర్యరేఖ" ప్రతినిధిని బెదిరించిన కరస్పాండెంట్ పులబోయిన నాగరాజు..
న్యూస్ రాస్తే ఏం వస్తదని విన్నపం..
న్యూస్ రాయకండి అంటూ వేడుకలు..
మధ్యవర్తిత్వం వహించిన మాజీ సర్పంచ్..
సూర్యరేఖ వార్త కథనాలను పట్టించుకోని విద్యాశాఖ అధికారులు..
ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పాఠశాల బస్సులపై,
పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు..
నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులు..
ఫిట్నెస్ లేకున్నా రోడ్లపైకి వాహనాలు..
నామమాత్రంగా రక్షణ చర్యలు..
విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం..
ఫిట్ లో రవాణాశాఖ పాత్ర సున్నా..
బడిబస్సు భద్రతపై ఆందోళనలో తల్లిదండ్రులు..










విద్యా సంస్థల బస్సుల్లో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల భద్రతను గాలికి వదిలేస్తుంది.ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతు విద్యా సంస్థల బస్సుల్లో పిల్లల రక్షణకు సంబంధించి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు జోరుగానే వినిపిస్తున్నాయి.ఫిటెనెస్ నిబంధనలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసే శ్రద్ధలో ఉన్న పాఠశాల యాజమాన్యం విద్యార్థులను తమ గమ్యస్థానాలైనా ఇంటికి చేర్చే బస్సుల ఫిట్నెస్ పూర్తయిన ఎందుకు స్పందించ డం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు స్టేషనరీలో పాఠశాల పాఠ్య పుస్తకాలను అమ్ముతున్నారని విషయంలో సమాచారం ఇచ్చినవారు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా మరోవైపు పాఠశాల విషయంలో న్యూస్ రాయకండి. న్యూస్‌రాస్తే ఏం వస్తది...ఏమైనా కావాలంటే చెప్పమని అభ్యర్థించడం విశేషం.పూర్తి వివరాలలోకి వెళ్తే...

**"సూర్యరేఖ" ప్రత్యేక ప్రతినిధి,చేగుంట..** విద్యా సంస్థల బస్సుల విషయంపై శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భద్రతను సదరు పాఠశాల యాజమాన్యం గాలి కొదిలేస్తున్నారు.ఫిటెనెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థినీ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే,ఆ లోపే విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ ప్రక్రియ పూర్తి చేసుకోవలసి ఉంది.కానీ శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజ మాన్యం ఆర్టీఏ అధికారులను స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి.

**ఫిట్నెస్ లేని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బస్సులు..**

గత మూడు రోజులుగా శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జరుగుతున్న విద్యాదోపి విషయంలో సూర్యరేఖ ప్రతినిధి వరుస కథనాలు రాయగా ఆ కథనాలను చూసి రెచ్చిపోయిన పాఠశాల కర స్పాండెంట్ పులబోయిన నాగరాజు వాడు వీడు అంటూ రెచ్చిపోయారు.మంచి విషయాలు రాయాలని హితబోధ చేసిన పులబోయిన నాగరాజు తన పాఠశాలలో విద్యార్థులను వారి గమ్యస్థానాల నుంచి ఎక్కించుకొని పాఠశాల సమయం ముగిసిన అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చే పాఠశాలకు చెందిన బస్సుల ఫిట్నెస్ గడువు పూర్తయింది.ఒక బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న పూలబోయిన నాగరాజు తమ విద్యార్థులను గమ్యస్థానాలకు చేర్చే బస్సుల విషయంలో ఎందు కు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారో అర్థంకాని విషయం.విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ పేరుతో వీళ్ళకు వేలు వసూలు చేసే సదరు పాఠశాల కరస్పాండెంట్ పూలబోయిన నాగరాజు టీఎస్07 యూఏ 5201, టీఎస్15యుబి 3890 బస్సుల ఫిట్నెస్,ఇన్సూరెన్స్ కాలం ముగిసింది. అయినా విద్యార్థుల తల్లిదండ్రులకు ఏమాత్రం చెప్పకుండా అవే బస్సులను నడిపిస్తున్నారు.ఇలా ఉంటే అనుకోని ప్రమాదం జరిగితే ఆ బాధ్యత ఎవరిదని సూర్యరేఖ పత్రికా ముఖంగా ప్రశ్నిస్తున్నారు.

**ప్రథమ చికిత్స డబ్బాలో కానరాని పరికరాలు..**

విద్యాసంస్థల బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ అందులో ప్రథమ చికిత్సకు సంబంధించి ఎలాంటి పరికరాలు ఉండటం లేదని తెలుస్తోంది.ఫస్ట్ ఎయిడ్ బాక్సుల్లో తప్పనిసరిగా కాటన్,అయోడిన్,స్పిరిట్ బాటిల్ బ్యాండేజ్ ఉండాలనే నిబంధన ఉంది.బస్సుల్లో తదితర వస్తువులు ఉన్న ప్పటికీ అవికాలం చెల్లి ఉండటం గమనార్హం.చిన్నచిన్న ప్రమాదాలు జరి గినప్పుడు విద్యార్థులకు ప్రథమ చికిత్స అందిం చేందుకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉపయోగపడతాయి.వీటితో పాటు విద్యార్థులు బ్యాగులు పెట్టుకు నేందుకుప్రత్యేక ఏర్పాట్లు ఉండాలి. డ్రైవరుకు సంబంధించిన పూర్తి వివరాలు,ఫోటో పేరు,సెల్ నంబర్ విధిగా ప్రదర్శించాలనే నిబంధన ఉంది.

**గ్రిల్స్ తప్పనిసరి..**

బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రత కోసం బస్సుకు మూడు వైపులా తప్పనిసరిగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. ముఖ్యంగా పాఠశాలల బస్సుల్లో ప్రయాణించేది చిన్న పిల్లలు కావడంతో బస్సు కదిలేటప్పుడు కిటికీల నుంచి చేతులు బయటకు చాచకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలి.గ్రిల్స్ లేని కారణంగా ప్రయాణ సమయంలో విద్యార్థులు చేతులు బయట పెట్టిన పక్షంలో ఇతర వాహనాల ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఎంతైనా ఉంది.

**32 నిబంధనలు పాటించాలి..**

మోటార్ వెహికల్ రూల్ 185(జీ) ప్రకారం పాఠ శాలల యాజమాన్యాలు సుమారు 32 నిబంధనలను పాటించి తీరాల్సిందే.సంబంధిత వెబ్సైట్లో స్కూలు వివరాలు మొత్తం నమోదు చేయాలి. స్కూల్ అడ్రస్, సెల్ నంబర్,స్కూల్ బస్సు నెంబరు,డ్రైవర్ వివరాలు,డ్రైవింగ్ లైసెన్సు బ్యాడ్జి బీమా,ట్యాక్సుతో పాటు వాహన వివరాలు పూర్తిగా పొందుపర్చాలి. బస్సులో ఉండే అటెండర్ పేరు, వయస్సు,బస్సులో ప్రయాణించే పిల్లల సంఖ్య తదితర వివరాలను నమోదు చేయాలి. డ్రైవర్ అటెండర్ గా పనిచేవాళ్ల వయసు18ఏళ్లకు తక్కువగా ఉండకూడదు.వాళ్ల ఫొటోలను అప్లోడ్ చేయాలి.నిబంధనల ప్రకారం అన్నీ పరిశీలించి ధ్రువపత్రాన్ని స్కూలు యాజమాన్యాలకు అందజే స్తారు.స్కూల్ బస్సు ఇలా ఫిట్గా బస్సు ఎక్కే మెట్లు (పుట్బోర్డు) భూమి నుంచి 325 మిల్లీ మీటర్లకు మించి ఉండకూడదు.పుట్ బోర్డు వద్ద పిల్లలు ఎక్కిదిగేందుకు ఇబ్బంది పడకుండా రెయిలింగ్, పవర్ స్టీరింగ్ ఉండి ఫ్రీప్లే చాలా తక్కువగా ఉండాలి.డ్యాష్ ప్యానల్ బోర్డులో ఎడమ, కుడి ఇండికేటర్ ఉండాలి. ఎయిర్ ప్రెజర్ గేజ్, ఫెయిల్స్ సేఫ్టీ ఇండికేటర్,బ్రేకుల్లో లోపాలు తెలిపే ఇండికేటర్,ప్యూయల్ మీటరు,స్పీడో మీడర్ డ్రైవర్ సీటు వద్ద ఎయిర్ హ్యాండ్ బ్రేక్ హ్యాండ్ లివర్ గైడ్ స్ప్రింగ్,గేర్ లివర్లో అంతర్గత స్ప్రింగ్, కాన్వెక్స్ క్రాస్యూ మిర్రర్లు, బస్సులో పిల్లల కదలికలు తెలుసుకునేందుకు డ్రైవరు వద్ద అద్దం, అగ్నిమాపక సిలిండర్ (పొడి),తలుపులకు సురక్షిత లాకింగ్ సిస్టం, సీట్ల కింద విద్యార్థులకు లాగేజీ బాక్సులు,పార్కింగ్, సిగ్నల్ లైట్లు పనిచేస్తూ ఉండాలి.అత్యవసర ద్వారం, ఆ ద్వారం వద్ద అద్దం సురక్షితమైనదిగా ఉండాలి. అత్యవసర సమయంలో పగులగొట్టేందుకు సుత్తి అందుబా టులో ఉండాలి.క్లచ్ ప్లేట్, పెడల్ ఫ్రీ ప్లే ఒక అంగుళాని కంటే తక్కువ ఉండకూడదు.సైడ్ విండోలకు మధ్యలో 31 అంగుళాలకు మించకుండా అడ్డంగా మూడు లోహపు కడ్డీలు ఏర్పాటు చేయా లి. ఫస్ట్ ఎయిడ్ బాక్సు ఉండడంతో పాటు ప్రాథ మిక చికిత్స మందులు కచ్చితంగా ఉండాలి.ఫైర్ సిలిండర్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులను తరచుగా అటెండెంట్ పరిశీలించాలి. టైర్లు అరిగిపోయినవి ఉండకూడదు. కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం ఉండాలి.



**డ్రైవరుకు ఆరోగ్య పరీక్షలు..**

బస్సు డ్రైవరు,అటెండెంట్ ఆరోగ్యంగా ఉండాలి. డ్రైవరు వయసు 18 నుంచి 60ఏళ్ల మధ్యలో ఉండాలి.డ్రైవరుకు ప్రతి మూడు నెలలకు బస్సు యాజమాన్యం సొంత ఖర్చులతో బీపీ,గుండె మధుమేహం,కంటి పరీక్షలు చేయించాలి. అటెండర్ ఎట్టి పరిస్థితుల్లో బస్సు నడపకూడదు. బస్సులో పిల్లలు ఎక్కిదిగేప్పుడు అటెండర్ సహాయపడాలి.ఒకవేళ రోడ్డుకు అవతలవైపునకు విద్యార్థి వెళ్లాల్సి వస్తే అటెండర్ దగ్గరుండి రోడ్డు దాటించాలి.పిల్లల పట్ల డ్రైవరు, అటెండర్ దురుసుగా ప్రవర్తించరాదు.బస్సులో డ్రైవర్ లైసెన్సు బస్సునంబరు,ఇంజన్ నంబరు, ఛాసిస్ నెంబర్ కలిగిన కాగితానికి ఫ్రేం కట్టించి డ్రైవరుకు కుడివైపున పెట్టాలి.18 సీట్ల లోపే సామర్థం ఉన్న స్కూల్ వ్యాన్,అర్డినరీ బస్సు నడిపే డ్రైవరుకు ఎల్ఎంవీ ట్రాన్సుపోర్టు లైసెన్సు, బ్యాడ్జి ఉండాలి.20 సీట్లు దాటిన బస్సులను నడపడానికి హెవీ లైసెన్సు బ్యాడ్జి ఉండాలి.డ్రైవరు లైసెన్సు వివరాలు రవాణాశాఖ వెబ్సైటులో ఉండాలి. లేకపోతే రవాణా అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఈ విషయాలు తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉండాలి.

# మణికొండలో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్







పాల్గొన్న మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు

**మణికొండ,జులై06(సూర్యరేఖ)** క్రీడాభివృద్ధి కోసం మణికొండ మున్సిపాలిటీ ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ చూపుతున్న చొరవ చిరస్మరణీయమని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు,చీఫ్ పాట్రన్,స్థానిక మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ అన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ జోన్-ఈ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు అల్కాపూర్ లో గల జయశంకర్ పార్కులో నిర్వహించారు.మొత్తంగా 14 బాలికల జట్టులు పోటీలలో పాల్గొనగా అండర్ 14,16 లలో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారని,రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల సాధించగా మూడవ స్థానం సుజాత గర్ల్స్ స్కూల్ సాధించారని అనంతరం అండర్ 17 లో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారని రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల సాధించారని ఫ్యూచర్ కిడ్స్ స్కూలు డైరెక్టర్ శైలజా రావు,మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు,కోశాధికారి హరనాథ్ రెడ్డి ఆటల పోటీలకు సంబంధించి ఇంటర్ నేషనల్ కోచ్ అరబిందో,రిఫరీ వినోద్ కుమార్,రాజి రెడ్డి,నార్మన్,లు తెలిపారు.ఆదివారం బాలుర బాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో మొత్తంగా 15 జట్లు పాల్గొనగా అందుకు గాను ముఖ్య అతిథిగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహా దారుడు అందె లక్ష్మణ్ రావు,చీఫ్ పాట్రన్,స్థానిక మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ పోటీలలో ఫ్యూచర్ కిడ్స్ స్కూలు క్రీడాకారు లతో పాటు సుజాత,నాసిర్,గీతాంజలి వేదిక,ఇంటర్ నేషనల్ కల్పా స్కూల్ వారు పాల్గొన్నారు. ఆదివారం అంతిమ ఫలితాలలో అండర్ 14,17,19 లలో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారని,రెండవ స్థానం నాసర్ పాఠశాల వారు సాదించారని,ఈ పోటీలలో ఉత్తమంగా ఆట ఆడిన వారిని నేషనల్ లెవెల్ పోటీలకు పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పని చేయాలి







మహనీయుల జయంతి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)** బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఆదివారం జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని మహనీయుల జయంతి కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ బిజేఆర్ (ఆరంఘర్)చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన వ్యక్తి రాజకీయ నాయకుడని అన్నారు.అతను 30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశాడని,భారత ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశారన్నారు. అట్టడుగు పేదలకోసం పార్లమెంట్ లో చట్టాలను అమలుచేసి వాటి ఫలాలు అందరికి అందే విందంగా ఆయన కృషి చేశారని తెలిపారు.డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ యువతకు ఆదర్శమని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేశారని,యన ప్రజల గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు.అనంతరం ప్రత్యేక అతిథిగా హాజరైన తోకల శ్రీనివాస్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,బిజెపి పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్, బీఆర్ఎస్ పార్ట్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్,పలుగుచెరువు మహేష్ కోరని దయానంద్, ధనుంజయ్ పోనమోని మల్లేష్ యాదవ్,కోలన్ సుభాష్ రెడ్డి, జాలిగం చిత్తారి నోముల రాము యాదవ్,డాక్టర్ శ్రీరాములు పోయిల మోహన్ రావు,పోతురాజు యాదయ్య మాదిగ,నాన్నగారి రాంచందర్ మాదిగ బూదేవి అరుణ రెడ్డి,సరితా మహేష్ గోల్కొండ రాజు కుమార్,యాదయ్య బాబురావు ఎడ్లకాడి చంద్రశేఖర్ గౌతమ్ జనార్దన్ సుమన్ చిరంజీవి ఆదిరాల శ్రీనివాస్,రవి కుమార్,మంత్రి చంద్రశేఖర్ పచ్చ శ్రీనివాస్,నర్సింగ్ రావు,దాసరి రమేష్,గడ్డం సామెల్,వీర్లపల్లి నవీన్ సికెందర్ వివిధ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ నేటి యువతకు ఆదర్శనీయుడు





అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీ శంకర్,బీజేపీ నాయకులు నారగూడెం మల్లారెడ్డి,లు

**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీ శంకర్,బీజేపీ నాయకులు నారగూడెం మల్లారెడ్డి,లు అన్నారు.డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ. స్వాతంత్ర్యం తర్వాత భారత్‌లో జమ్మూ కశ్మీర్ రాష్ట్ర విలీనం సందర్భంగా ప్రధాని నెహ్రూ అనుసరించిన దాగుడుమూతల వైఖరితో సమస్య రాచపుండులా మారిందని,ఆ సమయంలో తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేని ప్రత్యేకతలను ఆర్టికల్ 370 రూపంలో నెహ్రూ రక్షణ కల్పించారన్నారు.అవన్నీ పాకిస్తాన్‌కు అనుకూలంగా ఉండడమే కాకుండా కశ్మీరీలు మిగతా బారతీయ సమాజంతో కలవకుండా ఆర్టికల్ 370 అడ్డుపడేదన్నారు. దీనిపై దృష్టి సారించిన ముఖర్జీ ఏక్ దేశ్‌మే దో ప్రధాన్,దో నిశాన్,దో విధాన్ నహీ చలేగా..నహీ చెలాగా. అంటూ ఆర్టికల్ 370 ను రద్దు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని జనసంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జమ్మూ కశ్మీర్‌ను భారతదేశంతో సంపూర్ణంగా కలిపే మహాయజ్ఞంలో సమిధగా ఆహుతయ్యారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య ప్రణవభక్త సమాజం అధ్యక్షులు నరసింహ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్,అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ బీట్కూరి సిద్దేశ్వర్,జయానంద రెడ్డి,జి రాజు నరేష్,పుల్లారెడ్డి,జైపాల్ రెడ్డి అశోక్,సతీష్,రవీందర్ రెడ్డి,బాలకృష్ణ,విమల్ శర్మ అమృత శ్రీను వినోద్ ముఖేష్,బిలాదర్,రాంబాబు,సాదేవ్ రెడ్డి,కే రాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిహార్ గూండాల రాజ్యంగా మారిపోయింది



**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. బిహార్ రాజధాని పట్నాలో ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యపై రాహుల్ మాట్లాడుతూ.. నీతీష్ కుమార్ ప్రభుత్వం రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చిందని దుయ్యబట్టారు. నేడు బిహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో నివసిస్తోందని.. రాష్ట్రంలో నేరాలు జరగడమనేది సాధారణంగా మారిపోయిందన్నారు. వీటిని నిర్మూలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర పౌరులను రక్షించలేని పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలెవరూ ఓటువేయొద్దని విజ్ఞప్తి చేశారు. దారుణాలు, దోపిడీలను పూర్తిగా నిర్మూలించి, పురోగతి వైపు అడుగులు వేసే సమయం బిహార్‌కు వచ్చిందని రాహుల్ పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేసే ఓట్లు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికే కాక.. రాష్ట్రాన్ని రక్షించడానికి ఉపయోగపడతాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పట్నాలో గాంధీ మైదాన్ ఠాణా పరిధిలోని రాంగులాం చౌక్ పనాష్ హోటల్ సమీపంలో గోపాల్ ఖేమ్కా దారుణ హత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి 11.40 గంటల సమయంలో తన ఇంటికి చేరుకున్న ఆయన కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో అతడు మృతి చెందాడు. ఈ ఘటన బిహార్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. దీనిపై ఆర్జేడీ చీఫ్ తేజస్వి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోపాల్ ఖేమ్కాను దుండగులు పట్నా నడిబొడ్డున హత్య చేస్తే.. అక్కడికి పోలీసులు రావడానికి రెండు గంటల సమయం పట్టిందని పేర్కొన్నారు. ఆరేళ్ల క్రితం వ్యాపారవేత్త కుమారుడిని ఇదే విధంగా హత్య చేస్తే.. ఇప్పటికీ ఆ హంతకులను అరెస్టు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## హిమాచల్‌లో 75 మరణాలు



**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక, హిమాచల్‌లోని మండి జిల్లాలో భారీ వర్షాల కారణంగా మరణాల వారి సంఖ్య 75కు చేరుకుంది. మరోవైపు.. పలు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధించింది. హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క రోజులో 115-204 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 204 మిల్లీ మీటర్లు అతి తీవ్ర వర్షపాతం కిందకు వస్తుంది. దీంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై కొండచరియలు విరిగిపడ్డాయి. దాదాపు 240 రహదారులపై రాకపోకలు కష్టంగా మారినట్లు అధికారులు వెల్లడించారు. ఆకస్మిక వరదలు, కుంభవృష్టితో పరిస్థితి దారుణంగా మారింది. ఎడతెరిపిలేని వర్షం కారణంగా చాలా చోట్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. వీటిల్లో ఒక్క మండి జిల్లాలోనే 176 మార్గాలున్నాయి.

**రెడ్ అలర్ట్ జారీ..**

హిమాచల్ ప్రదేశ్‌లోని కంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ విధించింది. అలాగే, రానున్న 24 గంటల్లో చంబా, కంగ్రా, మండి, శిమ్లా, సిర్మౌర్ జిల్లాల్లో మెరుపు వరదలు రావొచ్చని హెచ్చరించింది. ఉనా, బిలాస్‌పుర్, హమీర్‌పుర్, చంబా, శిమ్లా, కుల్లు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. చాలా చోట్ల కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందన్నారు. బలహీనమైన నిర్మాణాల్లో ప్రజలను ఉండొద్దని హెచ్చరించారు. మరోవైపు.. సహాయక చర్యల్లో ఐటీబీపీ దళాలు పాల్గొంటున్నాయి.


## టెక్సాస్‌లో వరదలు..

## 51 మంది మృతి.. పలువురు గల్లంతు

అగ్ర రాజ్యం అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అక్కడి నదులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాలు, వరదల వల్ల 51 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 15 మంది చిన్నారులు ఉన్నారు. వరదల్లో చిక్కుకున్న 200 మందికిపైగా పౌరులను సహాయక బృందాలు రక్షించాయి. మరోవైపు కెర్ కౌంటీలోని గ్వాడలూప్ నది ఉప్పొంగి సమీపంలోని మిస్టిక్ క్యాంప్ వేసవి శిక్షణా శిబిరాన్ని ముంచెత్తింది. దాంతో ఆ శిబిరంలోని 23 మంది అమ్మాయిలు గల్లంతయ్యారు. వారి కోసం రెస్క్యూ టీమ్స్ తీవ్రంగా గాలిస్తున్నారు.

## బ్యాంక్ ఆఫ్ లండన్ పక్కనే..

## చైనా గూఢచర్య కేంద్రం..!



**ఇంటర్నెట్‌డెస్క్:** లండన్‌లో చైనా నిర్మించ తలపెట్టిన భారీ దౌత్యకార్యాలయం ఇప్పుడు యూకేకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ విషయాన్ని డెయిలీ మెయిల్ పత్రిక కథనంలో పేర్కొంది. టవర్ లండన్ సమీపంలోని రాయల్ మింట్ వద్ద ఇది ఉండటమే దీనికి కారణం. గతంలో యూకే నిఘా సంస్థ ఎంఐ5, స్కాట్లాండ్ యార్డ్ హెచ్చరించడంతో చైనా కార్యాలయానికి అనుమతులు నిలిపివేశారు. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. సున్నితమైన ఫైనాన్షియల్ సెంటర్ సమీపంలో చైనా దౌత్యకార్యాలయం నిర్మించడంపై బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ కూడా ప్రధాన మంత్రి కార్యాలయానికి అభ్యంతరాలను పంపింది. చైనా దౌత్యకార్యాలయ స్థలం అత్యంత సమీపంలోనే మూడు భారీ డేటా సెంటర్లు, స్టాక్ ఎక్స్ఛేంజి కూడా ఉన్నాయి. చైనా చేపట్టిన నిర్మాణంలో బేస్‌మెంట్ సూట్లు, సొరంగం ఉన్నట్లు కూడా గతేడాది వార్తలొచ్చాయి. గూఢచర్యం కోసం అవసరమైన నిర్మాణాలు చేస్తోందని డెయిలీ మెయిల్ వెల్లడించింది. ఈ భవనంలోని కల్చరల్ ఎక్స్ఛేంజి విభాగాన్ని మాత్రం యూకే అధికారుల తనిఖీ నుంచి మినహాయించాలని చైనా అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా గూఢచర్యం కోసం వాడే వాటిని కల్చరల్ ఇంట్రెస్ట్స్, ఎక్స్ఛేంజిగా పేర్కొంటారని అమెరికాకు చెందిన మాజీ సెక్యూరిటీ అధికారి వెల్లడించారు.

**ఏమిటీ మెగా ఎంబసీ..**

2018లో బ్రిటన్ రాయల్ మింట్‌కు చెందిన 5.4 ఎకరాల భూమిని చైనా కొనుగోలు చేసింది. 1809-1967 మధ్యలో బ్రిటన్ రాయల్ మింట్‌లో ఇది భాగమే. అంతకు ముందు బ్లాక్ డెత్‌ప్లేగు సమాధులు ఇక్కడున్నాయి. రాయల్ నేవీ కూడా కొన్నాళ్లు ఈ స్థలాన్ని వినియోగించుకొంది. ఇది టవర్ ఆఫ్ లండన్‌కు అత్యంత సమీపంలోనే ఉంది. బ్రిటన్ రాజకుటుంబం ఈ ప్రదేశాన్ని రియల్ ఎస్టేట్ డెవలపర్లకు విక్రయించింది. దీంతో చైనా కొనుగోలు చేయడం తేలికైంది. దీనిని ఐరోపాలోనే అతిపెద్ద దౌత్యకార్యాలయంగా నిర్మించాలని బీజింగ్ నిర్ణయించింది. ఇందులో 225 ఇళ్లు, కల్చరల్ ఎక్స్ఛేంజి భవనం కూడా ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది. వాషింగ్టన్ డీసీలోని దౌత్యకార్యాలయం కంటే ఇది రెండు రెట్లు పెద్దగా ఉంటుంది. కొన్ని నెలల క్రితం చైనా దౌత్యకార్యాలయ నిర్మాణంపై ఆందోళనలు కూడా జరిగాయి.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి







**బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)** భారత ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం (రాజేంద్రనగర్ బుద్వేల్) అంబేద్కర్,అరాంఘర్ చౌరస్తాలలో జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై జగ్జీవన్ రామ్ కు నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. స్వాతంత్ర సమరయోధుడు అణగారిన వర్గాల అభ్యునతి కోసం పాటు పడిన మహానీయుడని వ్యాఖ్యానించారు.ప్రదేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ యువతకు ఆదర్శమని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేశారని యన ప్రజల గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు.కులరహిత సమాజ నిర్మాణానికి అందరూ పాటు పడాలని అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు.బాబూ జగ్జీవన్‌రామ్ దేశ ఉపప్రధానిగా కార్మిక,రక్షణశాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు.ఆయన సేవలు ఎన్నటికీ మరవలేనివని ప్రతీ ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీల సేవలు చిరస్మరణీయం







**బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్**

**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)**జగ్జీవన్ రామ్,శ్యామ్ ప్రసాద్ ముఖర్జీల సేవలు చిరస్మరణీయమని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్ అన్నారు.జగ్జీవన్ రాం వర్ధంతి,శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి,మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల విజయోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ మైలార్‌దేవ్ పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన జగ్జీవన్ రాం,శ్యామా ప్రసాద్ ముఖర్జీలకు నివాళులు అర్పించారు.దేశ నిర్మాణం సామాజిక న్యాయం నాయకత్వంలో వారి అమూల్య సేవలను గుర్తు చేసుకున్నారు.వారి దూరదృష్టి సిద్ధాంతాలు భారతీయ జనసంఘ్ స్థాపనలో పాత్రను గుర్తు చేశారు.అనంతరం సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లేష్ యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు.మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల విజయోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా సేవ,సుశాసన,గరీబ్ కళ్యాణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్ల కీలక విజయాలు పథకాలపై వివరణాత్మక ప్రదర్శన,మౌలిక వసతులు,ఆర్థిక అభివృద్ధి,డిజిటల్ ఇండియా ఆరోగ్య,జాతీయ భద్రత రంగాల్లో పురోగతిపై చర్చించారు.పాంప్లెట్ పంపిణీ,ప్రజలతో ప్రత్యక్ష సంప్రదింపు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా మోదీ ప్రభుత్వ విజయాలు బీజేపీ దృష్టికోణంపై పాంప్లెట్ పంపిణీ,బీజేపీ కార్యకర్తలు ప్రజలతో చర్చించి అభిప్రాయాలను సేకరిస్తారని,సబ్‌కా సాథ్,సబ్‌కా వికాస్,సబ్‌కా విశ్వాస్ నినాదాన్ని బలోపేతం చేయడం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ జోగు రవి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆడికే రాజు,మాజీ ఎంపీటీసీ వై.నర్సిరెడ్డి,లక్ష్మి రెడ్డి,అద్దలకాడి రవి కుమార్ జి.అంజి,గుర్రం గణేష్,అరుణ్ కుమార్ బాబుజీ గణేష్ శ్రీకాంత్ కొండల్,ఎ.శివ శంకర్ గౌరి హనుమంత్ రెడ్డి,ప్రదీప్,నిఖిల్,ప్రేమ్ కుమార్ మోహన్ రాహుల్ రెడ్డి,మగని శివ,డి.వేణు కుమార్ ఎస్.వినయ్ రెడ్డి రావేంద్ర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**మైలార్దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)** బాబు జగ్జీవన్ రామ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మైలార్దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని మహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని బిజెఆర్ (ఆరంఘర్) ఎక్స్‌రోడ్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. వెంకటేష్ నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...సమానత్వం కోసం పోరాడిన మహానేత జగ్జీవన్ రామ్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు.చిన్న వయసులోనే అపూర్వమైన స్థానం దక్కించుకున్న నాయకుడని వివరించారు.విద్య,ఉద్యోగాల్లో దళితులకు



హక్కులు కల్పించేందుకు సమరశీలుడిగా నిలిచార న్నారు.1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రి గా కీలకపాత్ర పోషించారన్నారు.అఖిల భారత వెనుకబడిన తరగతుల సంఘ స్థాపకుడిగా వ్యవసాయ మంత్రి,ఉప ప్రధాని హోదాలో



దేశానికి అమూల్యమైన సేవలందించారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్ సోమ శ్రీనివాస్ గుప్త,గుమ్మడి కుమార్ ఈర్ల ప్రవీణ్,దుర్గేష్,జగదీష్ సునీల్ వెంకటరమణ భాస్కర్,మహిళా నాయకురాలు సరిత భూదేవి అరుణ రెడ్డి,ఈశ్వర్ నేత,యేశాల వెంకటేష్ మహేష్,శంకర్ జగన్,యాదగిరి,అశోక్,పోతారాజ్ రమేష్ బీఆర్ ఎస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సర్వే డిపార్ట్మెంట్ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం



**మంచిర్యాల,జులై06(సూర్య రేఖ)** కాసిపేట 1 వ ఇంక్లైన్ సర్వే డిపార్ట్మెంట్ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల కల్వరి యువశక్తి అనాథ,వృద్ధుల మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు అడేపు రవీందర్ మాట్లాడుతూ..సీనియర్ సర్వే ఆఫీసర్ ప్రభాకర్, జూనియర్ సర్వే ఆఫీసర్ మహబూబ్ ఖాన్,కాసిపేట 1వ ఘని మనెజర్ సతీష్ ల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడమే కా కుండా ఆశ్రమంలో ఉన్న వారికి మంచినీటి సౌకర్యంలో కొన్ని ఇబ్బందు లు ఉన్నందున ఆశ్రమానికి నెల రోజులు సరిపడా మినరల్ వాటర్ మోటార్ పంప్ పైప్ ను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అడేపు రవీందర్,కార్యదర్శి అంకం రా సంస్థ సభ్యులు కే రవి,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్నారై కూతురు పుట్టినరోజు వేడుకలు..





**రాజేంద్రనగర్,జూలై 06(సూర్యరేఖ)** న్యూజిలాండ్ దేశానికి చెందిన ఎన్నారై భుజంగారెడ్డి కూతురు ఐరావేన్యా మొదటి పుట్టిన రోజు వేడుకలను శంషాబాద్ లోని ఓ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు,బంధువుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.భుజంగారెడ్డి కూతురు ఐరావేన్యా చిన్నారిని ఆశీర్వదించారు.

## ప్రతి మంగళవారం జాతరే!

జగిత్యాల జిల్లా: మంగళవారం వస్తే చాలు.. ఆ ఆలయంలో భక్తుల సందడి ఉంటుంది. ఆ రోజు జరిగే జాతరకు భక్తజనకోటి తరలి వస్తుంది. ఆ విశిష్ట ఆలయం మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామంలో ఉంది. ఇక్కడి ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ప్రతి మంగళవారం జరిగే జాతరకు విశేషంగా భక్తులు తరలి వస్తున్నారు. గ్రామ శివారులో రహదారి పక్కనే చెట్టు రూపంలో ఉన్న ఈ ఆలయానికి.. ఇటీవలి కాలంలో భక్తుల తాకిడి పెరిగింది. ప్రతి మంగళవారం ఇక్కడ జాతర జరగడం విశేషం. ఇక్కడి ఎల్లమ్మకు ఎన్నో మహిమలు ఉన్నాయని భక్తులు విశ్వసిస్తుంటారు. ప్రతి వారం జరిగే జాతరకు చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా.. ఇతర జిల్లాలు, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు.

**సుమారు 300 ఏళ్ల క్రితం..**

ఎక్కడైనా ఆలయంలో దేవుడు, దేవత ఉండడం.. భక్తులు పూజిస్తుండటం సహజం. కానీ ఇక్కడ చెట్టునే దైవంగా భావించి పూజలు చేస్తున్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామ శివారులోని ఒక చెట్టు కింద.. సుమారు 300 ఏళ్ల క్రితం ఎల్లమ్మ తల్లి వెలసింది. ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయం వద్ద ప్రతి మంగళవారం జాతర జరుగుతోంది. ప్రతి వారం జరిగే జాతర సందర్భంగా మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ జిల్లాలు, మహారాష్ట్ర నుంచి తరలి వస్తున్నారు. అమ్మవారికి బెల్లం, పుట్నాలు, కల్లు సమర్పించి కోళ్లు, పొట్టేళ్లను బలిస్తున్నారు. కుటుంబ సమేతంగా వంటలు చేసుకొని సహపంక్తి భోజనం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే జనాలతో ఈ ప్రాంతమంతా ప్రతి మంగళవారం సందడిగా మారుతుంది.

**బావినీటితో స్నానం ఆరోగ్యకరం**

ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తులు అక్కడి బావి నీటితో స్నానం చేస్తారు. ఈ బావిలోని నీటితో స్నానం చేస్తే చర్మవ్యాధులు తొలగిపోతాయని నమ్మకం. పురాతన కాలం నుంచి వస్తున్న ఈ ఆచారాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న తర్వాత.. తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో భక్తులు బావిలోని నీటిని వెంట తీసుకెళ్తారు. పంటలు వేసే ముందు అమ్మవారిని దర్శించుకొని వెళ్తే బాగా పండుతాయని రైతులు నమ్ముతుంటారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం

-మొదటిపేజీ తరువాయి

పాలనలో పేదల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని భట్టి విక్రమార్క విమర్శించారు. రైతుభరోసా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.17,500 కోట్లు చెల్లించిదని చెప్పారు. రూ.లక్ష కోట్లతో డ్వాక్రా మహిళలకు రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం మధిర పట్టణ ప్రగతిలో మరో కీలక మైలు రాయిగా నిలిచే రూ.6.45 కోట్లతో చేపట్టిన మధిరలోని అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీతిరుమల స్వామి కళ్యాణ మహోత్సవం



**నిజాంపేట,జులై06(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గల శ్రీతిరుమల నాథ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని ఆలయ పురహితులు వెంకట రామోహన్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చల్మెడ గ్రామంలో స్వయంభుగా వెలిసిన తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజున ఆలయ కమిటీ చైర్మన్ గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఆ స్వామివారి కృపతో ఈ సంవత్సరం కూడా సమృద్ధిగా వర్షాలు కురవాలని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాజా రమేష్,చాట్లపల్లి ఎల్లా గౌడ్,సంగేపు నారాయణ మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మెన మల్లేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిమ్ లో అంబలి పంపిణీ..





**నిజాంపేట,జులై06(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రతిరోజు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అలాగే దాతలు నాయిని వెంకటేశం,జిపి.స్వామి,సహకారంతో అంబలి డ్రై ఫ్రూట్స్ అందించారు.ప్రతిరోజు యోగ వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు.ప్రతి ఆదివారం ఓపెన్ జిమ్ ఆరోగ్యకరమైన న్యాచురల్ ఫుడ్స్ అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు చీకోటి వెంకటేశం గుడ్ల శ్రీకాంత్,నగేష్, అరుణ్,వినయ్ గౌడ్,బట్ట మహేష్ తిరుపతి, శివ కుమార్,వెంకటేశం,డాక్టర్ సాయి,చంద్రకాంత్ గౌడ్,ప్రశాంత్,శ్రీకాంత్ గౌడ్ బందారి ప్రశాంత్ సామల రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాల కేసులో టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అరెస్ట్





**కామారెడ్డి,జూలై 06(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల పోలీసులు పట్టుకున్న జిలే టిన్ స్టిక్స్ ఇతర పేలుడు పదార్థాల కేసులో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని పోలీసులు శనివారం రాత్రి అరెస్టు చేశారు.జిలే టిన్ స్టిక్స్ సరఫరాలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డితో పాటు అతని సోదరుడు సురేందర్ రెడ్డి ప్రమేయం ఉన్నట్టుగా పోలీసుల విచారణలో తేలినట్టు సమాచారం.అయితే గడ్డం సురేందర్ రెడ్డి పరారీలో ఉండడంతో పోలీసులు అతని కోసం గాలిస్తున్నట్టుగా తెలుస్తోంది.గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని కేపిఆర్ కాలనీలో ఓపెన్ ఫ్లాటులో బండరాళ్లు పేల్చేందుకు గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి చెందిన శ్రీవారి ఏకో టౌన్షిప్ నుంచి జిలేటిన్ స్టిక్స్ ఇతర పేలుడు పదార్థాలు తీసుకువచ్చినట్టుగా సమాచారం.ఈ కేసులో ప్రభుత్వ అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను తన వెంచర్లు నిలువ చేయడంతో పాటు ఇతరులకు సరఫరా చేసిన కేసులో చంద్రశేఖర్ రెడ్డిని అరెస్టు చేసి నిజాంబాద్ జైలుకు తరలించారు.

# ఘనంగా మొహారం పండుగ వేడుకలు



**నిజాంపేట,జులై06(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం మొహరం పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పురవీధుల గుండా పీర్లను ఊరేగించడంతో భక్తులు దట్టీలు పూలు మలిజా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సాదత్ అనగా 72 మంది ప్రాణాలు కోల్పోయిన రోజుగా మొహరం పండుగ కొలుస్తామని త్యాగానికి ప్రతీకగా పీర్ల పండుగ నిర్వహిస్తామని తెలిపారు.గ్రామంలో సాయంకాల సమయంలో కులాలకు అతీతంగా గ్రామస్తులంతా మమేగామై అలాయి బలాయి ఆడుతూ పండుగ వేడుకలు జరుపుకుంటామన్నారు. ఈసారి రెండు పండుగలు ఏకాదశి మొహరం రావడం విశేషం..మండల ప్రజలందరికీ ఏకాదశి మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అబ్దుల్ పాషా,షాదుల్లా,అబ్దుల్,సర్దార్, జానీమియా,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య ఐక్యతకు,త్యాగనిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం..

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్**



**ఉప్పల్,జులై 06 (సూర్యరేఖ)** హిందూ,ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకునే పీర్ల పండగ (మొహర్రం) ప్రజల మధ్య ఐక్యతను,సోదర భావాన్ని పెంపొందిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం బాలయ్య,భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నేర్గం భాస్కర్ గౌడ్,లు అన్నారు.ఉప్పల్ లోని వారి నివాసానికి ఆదివారం పీర్లు (సవారీ) వచ్చిన సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి దట్టీలు కట్టి,పీర్ల మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... పవిత్ర మొహర్రం పర్వదినం సందర్భంగా శాంతి, సౌభాగ్యం,పరమత బేధం లేకుండా దేశంలో మత సామరస్యం వెల్లివిరియాలని పేర్కొన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పీరీలను కొలువడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నేర్ధం భాస్కర్ గౌడ్ కుటుంబ సభ్యులు,ముస్లిం ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## క్యాప్ స్కాలర్ షిప్ పోటీలకు ఎంపిక..



**బెల్లంపల్లి,జూలై 06(సూర్యరేఖ)** మ హారాష్ట్ర పూణేలోని భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ క్రికెట్ అకాడమీలో క్యాప్ స్కాలర్ షిప్ కోసం బెల్లంపల్లికి చెందిన రెడ్డి రిత్విక్ ఎంపికయ్యారు. స్థానిక అశోక్ నగర్ కు చెందిన రిత్విక్ పూణేలోని భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ క్రికెట్ అకాడమీలో జరిగిన అండర్ 14 ట్రయల్స్ లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి క్యాప్ స్కాలర్ షిప్ కోసం ఎంపికై ఇందుకోసం రిత్విక్ మూడు క్రికెట్ మ్యాచ్ లను ఆడవలసి ఉంటుంది.ఈ మ్యాచ్ లలో రిత్విక్ ప్రతిభ కనబరిస్తే స్కాలర్ షిప్ పొందడానికి అర్హత సాధిస్తాడు.ఈ స్కాలర్ షిప్ దాదాపు రెండులక్షల రూపాయల వరకు ఉంటుంది.రిత్విక్ బెల్లంపల్లిలోని శ్రీచైతన్య పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు.

## ఇంధన్ పల్లి రేంజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీధరచారి



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జులై06 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం డివిజన్ ఇందన్ పెల్లి రేంజ్ కార్యాలయంలో అటవీ క్షేత్ర అధికారిగా ఆదివారం శ్రీధర్ చారి పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఆసిఫాబాద్,రెబ్బన ప్రాంతాలలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించిన శ్రీధర్ అటవీ క్షేత్రాధికారిగా ప్రమోషన్ పొంది జన్నారం డివిజన్ ఇందన్ పెల్లి అటవీ క్షేత్ర అధికారిగా పూర్తిస్థాయి అధికారిక బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.అక్రమ కలప రవాణా,అక్రమ ఇసుక రవాణా,వెదురు బొంగు,తడకల అక్రమరవాణా, అడవి జంతువుల వేటపై దృష్టి సారించి ఎవరు కూడా అక్రమార్కులు అక్రమాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకుంటానని క్రింది స్థాయి అధికారులు సైతం తమ కర్తవ్యంలో నిర్లక్ష్యం వహించకుండా నిజాయితీగా తమ కర్తవ్యాన్ని నిర్వహించేటట్లుగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

## దళిత బహుజనుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ ను భారతరత్నతో కేంద్ర ప్రభుత్వం సత్కరించాలి..

**కేయం గురుచరణ్**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 06(సూర్యరేఖ)** అణగారిన వర్గాల ఆశాజ్యోతి పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన యోధుడు,దేశ స్వాతంత్యం కోసం,సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బషీర్ బాగ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కేయం.గురుచరణ్ బృందంతో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా గురుచరణ్ మాట్లాడుతూ...దళిత బహుజనుల కోసం ఎంతో కృషిచేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చాంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారని,దేశంలో సామాజిక న్యాయసాధనకు కృషి చేసిన సంఘ సంస్కర్త యని,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను భారతరత్నతో కేంద్ర ప్రభుత్వం సత్కరించాలని మహాత్మా జ్యోతిరావు పూలే యువ మంచ్ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్,రాష్ట్ర యువజన అధ్యక్షులు పుట్టపాక మహేందర్, కనకదుర్గ దేవాలయం కమిటీ ప్రెసిడెంట్ పోలే నాగేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి





**బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**ఉప్పల్,జులై 06(సూర్యరేఖ)** భారతదేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు గా భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షెడ్యూలు కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండూరు రాములు,కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు





**ఉప్పల్ పద్మావతీకాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం..**
**ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై 06(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఉప్పల్ డివిజన్ లోని అదివారం పద్మావతికాలనీలో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించా రు.ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పద్మావతికాలనీ అధ్యక్షులు శ్రీని వాస్ రెడ్డి,మోదుగు మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, అరవింద్ శ్రీనివాస్,సల్ల ప్రభాకర్‌రెడ్డి ఉపేందర్ రెడ్డి,మధు,శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్ బిక్షం,వట్టపల్లి శ్రీనివాస్,తుమ్మల దేవేందర్ రెడ్డి,రాజేంద్రప్రసాద్ కృష్ణ,గూడూరు నరసింహరెడ్డి ఎల్ఎస్ ప్రసాద్ వేణుగోపాల్ రెడ్డి బుచ్చిరెడ్డి రమేష్,విజయ రాము లు సుబ్బారెడ్డి వేణుగోపాల్ రెడ్డి,అభి, ఆంజనే యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి






**బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీలో పర్యటించిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,జులై 6 (సూర్యరేఖ)**"బస్తీ బాట"లి కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీలో ఆదివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించారు.కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి ఉన్నతాధికారులతో మాట్లాడి ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు అమలు అయిన ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయో లేదో అని ఆరా తీయడం జరిగింది. అలాగే పథకాలు అందని వారికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రతీ ఇంటికి ఆరు గారంటీలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్సీ సిసెల్ అడ్వైసర్ పీజీ.సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్,పంజాల శ్రీనివాస్,కె.సురేష్ గౌడ్ మల్లాపూర్ ఎస్సీ.సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్ మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు,అశోక్ గౌడ్ జానీ అక్కు హరి భాను,భరత్,రఘు,వెంకట్, మహిళా నాయకు రాళ్లు ఇంతియాజ్ బేగం,ఇష్రాత్ బానో తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు పీపీ తాడెం వెంకటేష్,ను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు..



**నిజాంపేట,జులై06(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన తాడెం వెంకటేష్,ఆదివారం నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్ బాజా రమేష్ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ, పాల్గొన్నారు.

## దేవర శ్రీనివాస్ కు ఘన స్వాగతం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 6(సూర్యరేఖ)** గోల్కోండ జగదాంబ మహాం కాళీ ఎల్లమ్మ అమ్మవారి 4వ పూజను పురస్కరించుకుని లంగర్ హౌస్ డివిజన్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,ను సాదరంగా ఆహ్వా నించి కాంతా ఆర్పన్ కుమార్,శ్రీనాథ్,పూర్ణ చందర్,సంజయ్ తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## మొహరం సందర్భంగా బట్టల పంపిణీ..





**బెల్లంపల్లి,జులై 06(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో మొహరం పండు గ సందర్భంగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన పాత బస్టాండ్ తెలంగాణ బేకరీ ఎదురుగా బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవసమితి సల హాదారులు ఇస్మాయిల్ మాట్లా డుతూ. ముహర్రంలో మంచి పనులు అంటే ఉపవాసం ఉండటం,దానధర్మాలు చేయడం ఖురాన్ పఠించడం, ధిక్ర్ చేయడం ఇతరులకు సహాయం చేయడం వంటివి,ముహర్రం నెలలో అల్లాహ్ దయను పొందడానికి ఇవన్నీ మంచి మార్గాలు.ముహర్రం నెలలో మంచి పనులు చేయడం వల్ల ఎక్కువ ప్రతిఫలం లభిస్తుందని ఇస్లాంలో నమ్ముతారు.ముహర్రం నెలలో ఉపవాసం ఉండటం, దానధర్మాలు చేయడం,ఖురాన్ పఠించడం,ధిక్ర్ చేయడం ఇతరులకు సహాయం చేయడం వంటివి ముఖ్యమైనవి. ముహర్రం నెలలో మీరు చేయగలిగే కొన్ని మంచి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ముహర్రం నెలలో ఉపవాసం ఉండటం చాలా పుణ్యకార్యమని వెల్లడించారు.పేదలకు,అవసరమైన వారికి దానం చేయడం, సహాయం చేయడం చాలా మంచిదని,ఖురాన్ పఠించడం అర్థం చేసుకోవడం దాని బోధనలను పాటించడం చాలా ముఖ్యమన్నారు. అల్లాహ్ ను స్మరించుకోవడం,అతనిని స్తుతించడం ప్రార్థించడం జరుగు తుందని వెల్లడించారు.ఇతరులకు సహాయం చేయడం,వారి కష్టాలను తొలగించడానికి ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. ఇతరులతో మంచిగా ప్రవర్తించడం,క్షమించడం, ప్రేమతో మెలగడం చాలా ముఖ్యమైనదని పాపాలను చేయకుండా ఉండటం,మంచి పనులు చేయడం ముహర్రం నెలలో చాలా ముఖ్యమైందన్నారు.

# ఈనెల 8న కట్ట మైసమ్మ దేవాలయం వద్ద బోనాలు






**జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ జేపీసీ ఆధ్వర్యంలో ప్రముఖులను ఆహ్వానించిన జేపీసీ నేతలు**

**హైదరాబాద్,జూలై 06 (సూర్యరేఖ)** ఈనెల 8న లోయర్ ట్యాంక్ బండ్ లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ జేపీసీ ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్నట్లు జేపీసీ కన్వీనర్,తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ వెల్లడించారు.ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున బోనాల ఉత్సవాలను మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆషాడ మాస బోనాల ఉత్సవాల కు ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఉద్యమ రథసారథి,తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరుకారు న్నారని శ్రీనివాస్ వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠాగోపాల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్,జిహెచ్ఎంసి కమిష నర్,తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య,స్థానిక కవాడిగూడ గాంధీనగర్ కార్పొరేటర్లు తదితరులు అతిథులుగా రానున్నారని ఆయన వెల్లడించారు. ఆదివారం వి. హనుమంతరావుని కలిసి ఆహ్వాన పత్రాన్ని కార్మిక నాయకులు అందజేశారు.కావునా జిహెచ్ఎంసి కార్మికులు తెలంగాణ వాదులు తెలంగాణ జన సమితి కార్మిక విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఔట్సోర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్, ప్రధాన కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.

## ఆర్.కె.బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,జూలై06 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్రనగర్ కాలనీలో నెలకొల్పిన ఆర్కే బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ ని ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమ సొంత కాళ్లపై నిలబడాలన్న గొప్ప సంకల్పంతో ముందుకు రావడం ఎంతో సంతోషమని,బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసుకున్న కేదారిని అభినందిస్తూ మునుముందు తనకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు.వారు ఏర్పాటు చేసుకున్న బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ దినదిన అభివృద్ధి చెందాలని,వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేలుడు పదార్థాలకు నా భర్తకు ఎలాంటి సంబంధం లేదు



**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ**

**కామారెడ్డి,జులై 06(సూర్యరేఖ)** పేలుడు పదార్థాలకు తన భర్తకు ఎలాంటి సంబంధం లేదని సంబంధంలేని కేసులో తన భర్తను అరెస్టు చేశారని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సతీమణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం హిందూ ప్రియ మీడియా సమావేశంలో తెలిపారు గత మూడు రోజుల నుంచి ప్రొఫైల్స్ స్కూల్ సమీపంలో దొరికిన పేలుడు పదార్థాలకు శ్రీవారి వెంచర్ కు ముడి పెడుతున్నారని,దానికి దీనికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.శ్రీవారి వెంచర్ లో తన భర్తకు గుంట భూమి కూడా లేదని, రాజకీయ కక్షతోనే ఈ కేసులో ఇరికించారని ఆమె ఆరోపించారు పోలీస్ స్టేషన్ నుంచి రాత్రి 9:30 నిమిషాలకు ఫోన్ రాగానే తన భర్త ఇంటి నుంచి వెళ్లాడని 11 గంటలకు అరెస్టు చేస్తున్నట్లు తనకు ఫోన్ వస్తే వెళ్లానని పేర్కొన్నారు.తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే అరెస్టు చేశారని ఆమె అన్నారు.బిచ్కుంద పోలీస్ స్టేషన్ వద్ద రిమాండ్ చేశారని అక్కడి నుంచి నిజామాబాద్ జైలుకు తరలించాలని తెలిపారు.శ్రీవారి వెంచర్ కు 2023లోని విభూస్ ఏకో టౌన్షిప్ వారికి డెవలప్మెంట్ లిజు అగ్రిమెంట్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు తన భర్తను అరెస్టు చేయడానికి ముందు తమకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని,ఈ కేసులో తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు.చట్టంపై తమకు నమ్మకం ఉందని,తన భర్త జైలు నుంచి వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని గడ్డం హిందూ ప్రియ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

## చెరువును తలపిస్తున్న అశోక్ నగర్ కాలనీ..



**కామారెడ్డి,జులై 06(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న అశోక్ నగర్ కాలనీ చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ కుంటాలు,చెరువులను తలపిస్తున్నాయి.ఇదే రహదారిలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ గృహం ఉండడం విశేషం.అలాగే ఇదే రహదారి వెంట జిల్లా ఎస్పీ ఆఫీస్ జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు ఉద్యోగస్తులు వెళ్లడం జరుగుతుంది.ఈ రహదారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు.అశోక్ నగర్ కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన కాలనీ వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు మురికి కాలువ నిర్మించి రోడ్లను మరమ్మత్తులు చేయాలని అశోక్ నగర్ కాలనీవాసులు కోరుతున్నారు.చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ గుంతలుగా మారడంతో వాహనదారులు, కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారింది.

## గాంధీభవన్ లో ఘనంగా ఏకలవ్య జయంతి..



**హైదరాబాద్,జూలై 05(సూర్యరేఖ)** ఎరుకల ఆరాధ్య దైవం ఏకలవ్య జయంతి వేడుకలు గాంధీ భవనంలో ఘనంగా నిర్వహించారు.జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైకోర్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్,టిపిసి వైస్ అధ్యక్షుడు కుమార్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏకలవ్య చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాభారతంలో ఎరుకుల జాతి మూల పురుషుడైన ఏకలవ్యుని చరిత్ర ఒక ప్రత్యేక మైన గుర్తింపు కలిగిందన్నారు.నేటి తరం రాబోయే తరాలకు ఆమహానుభావుడే ఆదర్శమని అన్నారు.ఎరుకల జాతిని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సరైన న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడ్డా సత్యనారాయణ కూరాకుల కృష్ణ,కూరాకుల మల్లికార్జున్,శ్రీరామ్ శివకుమార్ శేఖర్ సాంబయ్య శ్రీనివాస్ శ్రీను, శ్యామల యెల్లయ్య సమ్మయ్య రాజు, సుధాకర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండే మార్కెట్ ఆటో యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా యాదగిరి ఘనవిజయం..

**గెలుపొందిన వారిని సత్కరించిన నేర్ధం భాస్కర్ గౌడ్**



**ఉప్పల్,జూలై 06(సూర్యరేఖ)** ఉప్పల్ లోని మండే మార్కెట్ ఆటో యూనియన్ ఎన్నికల్లో యాదగిరి ప్యానల్ ఘన విజయం సాధించింది. అధ్యక్షునిగా యాదగిరి,ఉపాధ్యక్షులుగా శేఖర్ రెడ్డి,కార్యదర్శిగా లక్ష్మణ్,లు ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ హాజరై గెలుపొందిన యూనియన్ సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సుమారు 400 మంది సభ్యులు ఉన్న ఈ సంఘంలో తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ఆటో యూనియన్ ప్రతినిధులు గెలవడం రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి శుభసూచకమని పేర్కొన్నారు.ఆటో యూనియన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఎన్నికలకు భాస్కర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, లు పోషించిన పాత్ర గొప్పదిని అన్నారు.ఈ కార్యక్రమంలో తామస్,బుచ్చిరెడ్డి,పూజారి సాయి, సైదులు,లింగమల్లేష్ ఆటో యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అర్ధరహితం

## మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కృషి అందరికీ తెలుసు..

## రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్..





**రామయంపేట,జులై 06(సూర్యరేఖ)** మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అన్నారు.అదే మా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పద్మదేవేందర్ రెడ్డి చెప్పిన సాక్ష్యాలు ముమ్మాటికి అక్షర సత్యం అన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం అన్నారు. ఇందులో కనీసం అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో చేపట్టిన పనులకు నేడు శంకుస్థాపనలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని,చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు అహర్నిశలు విష్ చేసి ప్రజలకు సేవ చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్నో సార్లు అధికారులను శైలులో అభివృద్ధి కోసం పద్మ దేవేందర్ రెడ్డి చేయడం కృషి అందరికీ గుర్తు ఉంటుందన్నారు. సొంత మండలం రామాయపేట అభివృద్ధి కోసం చేసిన పనులు ఎప్పటికీ ప్రజలు మర్చిపోలేర న్నారు.ఈ కార్యక్రమంలో బాదే చంద్రం,ఉమా మహేష్ అస్నుద్దిన్,చింతల రాములు భూమ మల్లేశం మర్కు దత్తు సగర,డాకి శీను,పాతూరి సిద్ధ రాములు,తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ లో రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ శాఖ ప్రారంభం





**ముఖ్యఅతిథులుగా చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ టి.సుధీర్ రెడ్డి**

**ఉప్పల్,జులై 06 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ ప్రధాన రహదారిపై 9వ శాఖ రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 9 వశాఖను ఆదివారం బ్యాంకు చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి,వైస్ చైర్మన్ టి.సుధీర్ రెడ్డి, లు ముఖ్యఅతిథులుగా హాజరై శాఖను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రజలకు చేరువగా,నమ్మకంగా సేవలందించే లక్ష్యంతో పని చేస్తోంది.గత కొన్నేళ్లుగా విశ్వసనీయంగా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ,ఖాతాదారుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ఇది తొమ్మిదవ శాఖగా ప్రారంభమవుతోందని తెలిపారు. చిలకానగర్ పరిసర ప్రాంత ప్రజలకు ఈ బ్యాంకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద,మధ్యతరగతి ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని హోమ్ లోన్,గోల్డ్ లోన్,పర్సనల్ లోన్,వాహన రుణాలు విద్యారుణాలు,ముద్రా రుణాలు తదితర విభిన్న రకాల రుణ సదుపాయాలను బ్యాంకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.బ్యాంకింగ్ సేవల విస్తరణతో పాటు ప్రామాణికత పారదర్శకతను పాటిస్తూ, ఖాతాదారుల అభివృద్ధికి తోడ్పడతామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.రామ్ రెడ్డి,ఎల్. విజయగోపాల్ రెడ్డి,ఘనశ్యామ్ భాటి ఎ.జైపాల్ రెడ్డి,జి.నిర్మలా దేవి జి.క్రాంతిరెడ్డి,కె. శ్రీరాములు బి.నర్సింగ్ రావు,కె.ప్రసాద్ రెడ్డి,బ్రాంచ్ మేనేజర్ పి.ఆదినారాయణరెడ్డి,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే రాజీనామా చేసి బీసీని సీఎం చెయ్.

## సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు సవాల్..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 6(సూర్యరేఖ)** రేవంత్ రెడ్డి దమ్ముంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి బీసీని ముఖ్యమంత్రిని చెయ్యి నేనూ నా పోస్టుకు రాజీనామా చేస్తా,నేను మరొకరికి అవకాశమిస్తా అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు సవాల్ విసిరారు.ఈ సందర్భంగా ఎన్.రాంచందర్‌రావు మాట్లాడుతూ...తమ పార్టీ బీసీ నేత మోడీని ప్రధానిని చేసిందని,కేంద్ర క్యాబినెట్‌లో 29 మంది బీసీ మంత్రులున్నారని తెలిపారు.రాష్ట్ర అధ్యక్ష పదవి తనకు ఇస్తే బీజేపీ బీసీలకు అన్యాయం చేసినట్టా అని ప్రశ్నించారు.ఓబీసీలే బీజేపీ ఓటు బ్యాంకు అని మతపరమైన రిజర్వేషన్లు కల్పించి బీసీలకు మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీజేపీలో కార్యకర్త నుంచి అధ్యక్ష స్థాయి వరకు ఎదిగానని,తన పనిని చూసే అధిష్టానం పదవి ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పాలనలతో విసుగు చెందిన ప్రజలు తమ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని,అడుక్కునే పరిస్థితి ఉందని సీఎం మాట్లాడటం తగదన్నారు. తెలంగాణకు ఇప్పటిదాకా 12.90 మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందనీ కోటా కంటే అదనంగా 2 మెట్రిక్ టన్నులిచ్చిందని దీనిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.యూరియా కొరత అంటూ కేంద్రంపై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు.కాంగ్రెస్ పార్టీ పెట్టింది సామాజిక న్యాయ సభ కాదనీ,ప్రధాని మోడీని,ఆర్ఎస్ఎస్,బీజేపీలను తిట్టడానికి పెట్టిన సభ అని విమర్శించారు.60 ఏండ్ల కాంగ్రెస్ పాలన అవినీతిలో మునిగితేలడం తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు.ఏఐసీసీ అంటే ఆలిండియా చీటింగ్ కమిటీ అని ఆరోపించారు.ఇంత తక్కువ కాలంలో ప్రజల వ్యతిరేకత కూడగట్టుకున్న రాష్ట్ర సర్కారును తాను చూడలేదని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లోనే గెలవని ఖర్గే ఇక్కడకొచ్చి తెలంగాణలో వంద సీట్లు గెలుస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ సర్కారుపై ధర్మ యుద్ధం మొదలు పెట్టామని,వచ్చే ఎన్నికల్లో 100 ఎమ్మెల్యేలు15 పార్లమెంట్ స్థానాలు బీజేపీకి దక్కడం ఖాయమని అన్నారు.జాబ్ క్యాలెండర్,రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డీ ప్రశ్నించారు.రాష్ట్రం కట్టే పన్నుల్లో 50 శాతాన్ని కేంద్రం తిరిగి ఇస్తున్నదని చెప్పారు.

## ఏకలవ్యునికి ఘన నివాళి..

**ఏకలవ్య జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కె.వి.ఆర్.**



**కామారెడ్డి,జూలై 06(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏకలవ్య జయంతి ఉత్సవాలలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.ఎరుకల సంఘం కామారెడ్డి వారి ఆహ్వానం మేరకు ఆయన హాజరై ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఏకలవ్యుడు చూపించిన విశ్వాసం ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన అన్నారు. ఏకలవ్యుని గొప్పతనాన్ని వివరించారు.గురుభక్తి కలిగిన వ్యక్తి అని కాటిపల్లి వెంకటరమణారెడ్డి కొనియాడారు.ఎరుకుల కులస్థులు అనాదిగా నిరాదరణకు గురవుతున్నారన్నారు.ప్రభుత్వాలన్ని వారికి ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ఎరుకల అభివృద్ధికి భాద్యతాయుతంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు,ఎరుకల సంఘం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణకాలనీ కమ్యూనిటీ హాల్ నుండి ఠాగూర్ ఇంటి వరకు రోడ్డును త్వరలో వేస్తాం..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,జూలై 06(సూర్యరేఖ)** అన్నపూర్ణకాలనీ కమ్యూనిటీ హాల్ నుండి ఠాగూర్ ఇంటి వరకు రోడ్డు చాలా అద్వాన్నంగా తయారైందని రాఘవేంద్రనగర్ అన్నపూర్ణ కాలనీలలో అన్ని ప్రాంతాలలో సిమెంటు రోడ్లు వేయించారు.మా వీధిలో మాత్రం రోడ్లు వేయడం లేదని,స్థానిక బస్తీ వాసులు ఆదివారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను నివాసంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ...మీ ప్రాంతంలో చిన్న వర్షం వచ్చిన ఇళ్లల్లోకి నీళ్లు వచ్చే పరిస్థితి ఉండే ముందుగా ఆ సమస్య పరిష్కారం కోసం చాలా ప్రయత్నం చేసి చివరకు రెండు అడుగుల వర్షపు నీటి పైప్లైన్ వేసి సమస్య పరిష్కరించడం జరిగిందని,అనంతరం సిమెంట్ రోడ్లు కూడా వేయడం జరిగిందని తెలిపారు.ఆ ప్రాంతంలో కేవలం ఒక్క రోడ్డు మాత్రమే వేయలేకపోయాము.ఈ రోడ్డు కోసం కూడా సుమారు రూ.30 లక్షలు ప్రతిపాదనలు పంపడం జరిగింది. తొందరలోనే నిధులు మంజూరు చేయించి సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగేలా చూద్దామని కార్పోరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి..

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్**



**ఉప్పల్,జూలై 06(సూర్యరేఖ)** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రామంతపూర్ డివిజన్ కామాక్షిపురం కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కోకన్వీనర్ ఉలుగొండ నారాయణదాసు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడతూ శ్యామాప్రసాద్ ముఖర్జీ, ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ,హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడని కొనియాడారు,ఈ కార్యక్రమంలో వేములకొండ సోమశేఖర్ గౌడ్,రేవు నరసింహ కురుమ,తమ్మలి రవి కల్మకల లింగం,దర్శనల సుధాకర్ పలుగుల అంజయ్య పటేల్ మధు సుదన్ గౌడ్,వేముల తిరుపతయ్య శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి,మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,జక్కా పర్వతాలు వెంకన్న,వెంకటయ్య, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీసత్యభామ బిర్యాని సెంటర్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూలై 06 (సూర్యరేఖ)** నాచారంలో శ్రీసత్య భామ బిర్యాని సెంటర్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదివారం లాంచనంగా ప్రారం భించారు.నాచారం ప్రధాన రహదారిపై క్రోమా డిజిటల్ ఎదురుగా నూతనంగా ప్రారంభించిన శ్రీసత్యభామ బిర్యాని మొదటగా తానే బోనీ చేసి రుచిచూసి చాలా మంచి క్వాలిటీ బిర్యానీ ఉందని కితాబు ఇవ్వడం జరిగింది.ప్రతిరోజు ఈరోజు ఇచ్చినటువంటి క్వాలిటీ భోజనం ప్రతి రోజు ఇచ్చేలా ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు,నాచారం డివిజన్ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎలాంటి గొడవలు లేవు

**150 ఎకరాలలో 30 అరుదైన వృక్ష జాతుల మొక్కల పెంపకం..**

**10 ఏళ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ ను పట్టించుకోలేదు..**

**వాతావరణాన్ని కాపాడుకోవడమే వ్యవసాయ విశ్వవిద్యాలయం ముఖ్యపాత్ర..**

**వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్,జూలై06(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో హెచ్ఎండిఏ,అటవీశాఖ సహకారంతో 150 ఎకరాలలో 30 అరుదైన వృక్ష జాతుల మొక్కలను నాటనున్నట్లు వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాల యం ప్రశాంత నిలయమని, ఇక్కడ ఎలాంటి గొడవలు జరగడానికి ఆస్కారం లేకుండా వర్సిటీని ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చెట్లను నరికి వేస్తున్నారని,కొందరు విద్యార్థులు చెప్పడం సరికాదన్నారు.ఇదే విషయం ఆయన ఆదివారం అధికారులు విద్యార్థులు ఉద్యోగులతో కలిసి బొటానికల్ గార్డెన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.విద్యార్థులకు సమాచారం లేకనే ఆ విధంగా మాట్లాడారని తెలిపారు.విద్యార్థులకు విషయం గురించి వివరించిన తర్వాత వారు కూడా మాకు సహకరించి వన మహోత్సవానికి ముందుకు వచ్చారన్నారు.10 సంవత్సరాలుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ ను పట్టించుకోలేదని,బొటానికల్ గార్డెన్ తో పాటు ఖాళీ ప్రదేశాలలో ఉన్న మూడువేల సుబాబుల్ చెట్లను, 550 యూక లిప్టస్ చెట్లను,సర్కారు తుమ్మ చెట్లను తొలగిస్తున్నామని,వాటిని కూడా అటవీశాఖ సహకారంతో,ఐటీసీ కంపెనీ భాగస్వా మ్యంతో చేపడుతున్నామన్నారు. అటవీశాఖ 30 అరుదైన జాతుల వృక్షాలను వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆవరణలో నాటనున్నట్లు తెలిపారు. వాతావరణాన్ని కాపాడుకోవడమే వ్యవసాయ విశ్వవిద్యాలయం ముఖ్యపాత్ర అన్నారు అందు కోసమే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లో 1.25 లక్షల మందికి చెట్లను పెంచడంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

**ఒక్క అంగుళం భూమిని కూడా ఇతరులకు ఇవ్వకుండా చూసుకుంటాం ..**

వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక్క అంగుళం భూమిని కూడా ఇతరులకు ఇవ్వ కుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఉపకుల పతి అల్దాస్ జానయ్య తెలిపారు.ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వ్యవసాయం విశ్వవిద్యాలయం భూముల చుట్టూ రా భారీ ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుంద న్నారు.

**గతంలో ఇచ్చిన లీజులపై పునసమీక్షిస్తాం..**

**వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

గతంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అదికారులు ఇతర ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చిన భూముల విషయంలో పునం సమీక్షిస్తామని జానయ్య తెలిపారు.

# జగ్జీవన్ రామ్,శ్యామ్ ప్రసాద్ ముఖర్జీలు మహానీయులు

**ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..**
**డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)** దేశ జాతీయ ఐక్యత,దేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షించిన మహానీయుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలను కొనియాడారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుడు,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన సామాజిక న్యాయ సాధకుడు,భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ. ప్రదేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహానుభావుడి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేశ చరిత్రలో 30 సంవత్సరాలు వివిధ శాఖలలో కేంద్ర మంత్రిగాపనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు.నేటితరం యువత మహనీయుని ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు.బాబూ జగ్జీవన్‌రామ్ దేశ ఉపప్రధానిగా కార్మిక,రక్షణశాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు.ఆయన సేవలు ఎన్నటికీ మరవలేనివని ప్రతీ ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్,సీనియర్ నాయకులు జోగి రవి డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికె జనార్ధన్,బుచ్చి రెడ్డి బీ.నరసింహ ఎన్.జగన్,వెంకట్ రమణ గుప్తా బబ్లూ,ఎల్వీ రెడ్డి,గోపాల్ నాయక్,ఈ రవి జీ.మోహన్ రమేశ్ రెడ్డి కుర్మయ్య రామారావు ఏ.శేఖర్ రాజు స్వామి బాబురావు శంకర్ కిరణ్ ఉత్తమ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి శుభ్రం చేస్తుంటే చెట్లు కొట్టేస్తున్నారని బావించి ఆందోళన చేసాం..

**వన మహోత్సవం గురించి తెలిసి సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం..**
**వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం నాయకులు రాజ్ కుమార్**



**రాజేంద్రనగర్,జూలై 06 (సూర్యరేఖ)** వన మహోత్సవానికి శుభ్రం చేస్తుంటే చెట్లు కొట్టేస్తున్నారని బావించి శనివారం రాత్రి అడ్డుకున్నామని వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం నాయకులు రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం వైస్ చాన్సలర్ విషయం గురించి చెప్పాక వన మహోత్సవం గురించి తెలిసి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలి పారు.విశ్వవిద్యాలయంలో సుబాబుల్,యూకలిప్టస్,తుమ్మ చెట్లను మాత్ర మే తొలగిస్తున్నట్లు తెలుసుకున్నామన్నారు.ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వైస్ చాన్సలర్ గా వచ్చాక చాలా బాగా పని చేస్తున్నారన్నారు. గతంలో వ్యవసా య విశ్వవిద్యాలయం భూములను ఇతర సంస్థలకు కేటాయించారని పోలీస్ అధికారులు వర్సిటీ క్వార్టర్స్ లో ఉంటున్నారని వారందరిని పంపించి వర్సిటీ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. తమకు సమాచారం తెలియకనే శనివారం రాత్రి ఆందోళనకు దిగామన్నారు.

## పార్టీలకతీతంగా అందరికీ పనులు చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి రవి



**కామారెడ్డి,జూలై 06(సూర్యరేఖ)** అందరివాడు రవి అని తెలంగాణ టైగర్స్ యువజన సంఘం సభ్యులు అన్నారు.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ని ఆదివారం వారి నివాసంలో తెలంగాణ టైగర్స్ యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారుఅనంతరం వారు మాట్లాడుతూ... పార్టీలకతీతంగా అందరికీ పనులు చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి అని కొనియా డారు.ఆరో వార్డులో ఐదు సంవత్సరాలుగా సేవలందించి ఎటువంటి విభేదాలు రాకుండా అందర్నీ కలుపుకొని ఆరో వార్డును అభివృద్ధి చేశారని వారు అన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామని సంఘ సభ్యులు తెలిపారు.ఐదు సంవత్సరాలుగా ఆరో వార్డు అభివృద్ధికి కృషి చేసిన ఆకుల రూప రవికి ఆర్థిక శు భాకాంక్షలు తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహరం పండుగ..

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేష్ గుప్తా**



**శివంపేట:జూలై 06(సూర్యరేఖ)** మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగ జరుపుకుంటారని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.శివంపేట మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో మొహరం పండగ వేడుకల్లో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పాల్గొని పీర్లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మొహరం వేడుకలకి రూ.10 వేలు విరాళంగా అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... మొహరం పండుగ హిందువులు, ముస్లింలు జరుపుకునే ఒక మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫాజల్ అజిజ్ పొచ్య కిషోర్ యాదవ్,ఆంజనేయులు యాదవ్,సాటర్,ఆరిఫ్ ఊసన్ మహమ్మద్ గ్రామ యువకులు,ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు



**టేక్మాల్,జులై06(సూర్య రేఖ):-** మెదక్ జిల్లా టేక్మాల్ మండల వ్యాప్తంగా ఆదివారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. మొహర్రం వేడుకలు సందర్భంగా మత సామారస్యానికి నిదర్శనంగా హిందూ ముస్లిం సోదరులు సాయంత్రం వేళ గ్రామంలో గల మసీద్ నుండి పీర్లను ఊరేగింపుతో గ్రామం వీదుల్లో నుండి గ్రామ కూడలి (చౌరస్తా)వరకు డప్పు చప్పుళ్లతోపీర్లను ఊరేగించి చౌరస్తా వద్ద పూజలు నిర్వహించడం జరిగింది.తదనంతరం ఆట పాటలతో సందడి చేశారు. మహిళలు పురుషులు ఆశన్న,ఉషాన్న అన్నదమ్ములే అంటూ పాటలతో గ్రామ కూడలి జన సంద్రంగా మారింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమం

**రాజేంద్రనగర్,జూలై 6(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు.అటవీ శాఖ హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులతో పాటు అటవీ సంపద ప్రేమికులు వాలంటీర్లు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు.ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో కొన్ని దశాబ్దాలుగా వాతావరణానికి ముప్పు కలిగించే సుబాబుల్, యూకలిప్టస్ లాంటి అప్రయోజన చెట్లను తొలగించి వాటి స్థానంలో తెలంగాణలో ఉన్న అరుదైన అటవీ జాతి మొక్కలతో పాటు సాంప్రదాయ అటవీ జాతి పండ్ల చెట్లను పెద్ద ఎత్తున క్యాంపస్‌లో పెంచే కార్యక్రమాన్ని హెచ్.ఎం.డి.ఎ వారు దత్తత తీసుకొని పచ్చదనాన్ని పెంపొందిచాలని నిర్ణయించారన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ వనమహోత్సవ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలో ప్రాపరంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ఇందులో భాగంగా తెలంగాణ అటవీ ప్రాంతాలలో అరుదు



గా లభించే అటవీ మొక్కలైన జిట్రేగి బండారు సోమి,కరక,తాని, ఏగిస బట్టకడిమ బుడ్డదరిమి పూసుగు మొదలగు వాటిని నాటే కార్యక్రమం చేపడుతున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో పచ్చదనం అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా కొన్ని దశాబ్దాల క్రితం నాటిన సర్యా వరణానికి హాని కలిగించే సుబాబుల్, యూకలి ప్టస్ చెట్లను తీసే కార్యక్రమాన్ని ఐ.టి.సి సంస్థ వారికి వేలం ద్వారా అప్పగించి,భూగర్భ జలాల కాలుష్యం విశ్వవిద్యాలయంలోని భూములకు నష్టాన్ని కలిగించే చెట్లను తొలగించే కార్యక్రమం గత నెల రోజులుగా చేపడుతున్నారన్నారు.

**అపోహలను నమ్మొద్దు..**

**వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగే వనమహోరీత్సవ కార్యక్రమంపై కొందరు అసత్యాలను అవాస్తవాలను కొన్ని సోషల్ మీడియాల వేధికగా ప్రచారం చేస్తున్నారని,ఇవి పూర్తిగా అవాస్తవం అని,ఇలాంటి అసత్యాల ప్రచార ప్రభావానికి ఎవరూ లోను కాకూడదని ప్రజలకు, యువతకు మరియు అటవీ సంపద ప్రేమికులకు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయంలో ఒకప్పుడు ఎంతో వైభవంగా ఉన్న బోటానికల్ గార్డెన్ గత 15 సంఎనుండి నిరాదరణకు గరికావడం, సుబాబుల్,యూకలిప్టస్ లాంటి వాతావరణానికి దుష్ప్రభావాలు కలిగించే చెట్లు ఉండడం వలన మూసివేయాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు.ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఉన్న సుబాబుల్, యూకలిప్టస్ చెట్లను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో ప్రయోజనకరమైన సాంప్రదాయ పండ్ల మొక్కలను,ఇతర అటవీ జాతి మొక్కలను నాటి పెంచే కార్యక్రమాన్ని హెచ్.ఎం.డి.ఎ చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సుబాబుల్, యూకలిప్టస్ చెట్లను తొలగించే పనులను చేపట్టామని దీనిపై వచ్చే ఎలాంటి అపోహలను ప్రజలు నమ్మొద్దని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్,వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎం.గోవర్ధన్ విద్యార్థి సంఘం నాయకులు రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

# సంప్రదాయబద్ధంగా గోల్కొండ ఎల్లమ్మ తల్లికి ఘనంగా 4వ పూజ,బోనం సమర్పణ





**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 6(సూర్యరేఖ)** గోల్కొండ కోటలో వెలసిన జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లికి సంప్రదాయబద్ధంగా తెలంగాణ ప్రభుత్వ దేవాదాయశాఖ,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు,పాలకమండలి సమేతంగా భక్తి శ్రద్ధలతో అదివారం పూజారి సర్వేష్ పంతులు చేతుల మీదుగా ఆచార వ్యవహారాలతో 4వ పూజ ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయకంగా గోల్కొండ కోటలో ఉన్న జగదాంబిక అమ్మవారికి అంకితం చేయబడిన మొదటి పూజతో బోనాల పండుగ ప్రారంభమవుతుంది.ఈ ఉత్సవాలు కోటలోనే సమర్పించే చివరి 9వ బోనంతో ముగుస్తాయి.నెల పొడవునా,ప్రతి గురువారం మరియు ఆదివారం తొమ్మిది పూజలు జరుగుతాయి.గోల్కొండ బోనాల జాతర ఉత్సవాలకు రాష్ట్రం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తోపులాటకు గురికాకుండా ఉండేందుకు పటిష్టమైన భారికేడ్లను ఏర్పాటు చేయడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగ కుండా ఉండేందుకు అదనపు ట్రాన్స్ ఫార్మర్లు జనరేటర్లు భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ముఖ్యమైన కుడళ్లు,సమస్యాత్మక ప్రాంతాలలో తాత్కాలికంగా సీసీ కేమెరాలను ఏర్పాటు చేయడం భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. జగదాంబ మహంకాళి అమ్మవారి ఆశీర్వాదంతో ఈ సంవత్సరం సంవృద్ధి వర్షాలతో పాడి పంటలతో అందరూ ఆరోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పాలకవర్గ సభ్యులు ఆకుల చంద్రశేఖర్,నాగులపల్లి శ్రీకాంత్,సంతోష్ గౌడ్ ప్రదీప్ కుమార్,సింగ్జోగి యాదగిరి,డి.అనిత, తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ నేటి యువతకు ఆదర్శనీయుడు





అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీ శంకర్,బీజేపీ నాయకులు నారగూడెం మల్లారెడ్డి,లు

**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీ శంకర్,బీజేపీ నాయకులు నారగూడెం మల్లారెడ్డి,లు అన్నారు.డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ. స్వాతంత్ర్యం తర్వాత భారత్‌లో జమ్మూ కశ్మీర్ రాష్ట్ర విలీనం సందర్భంగా ప్రధాని నెహ్రూ అనుసరించిన దాగుడుమూతల వైఖరితో సమస్య రాచపుండులా మారిందని,ఆ సమయంలో తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేని ప్రత్యేకతలను ఆర్టికల్ 370 రూపంలో నెహ్రూ రక్షణ కల్పించారన్నారు.అవన్నీ పాకిస్తాన్‌కు అనుకూలంగా ఉండడమే కాకుండా కశ్మీరీలు మిగతా బారతీయ సమాజంతో కలవకుండా ఆర్టికల్ 370 అడ్డుపడేదన్నారు. దీనిపై దృష్టి సారించిన ముఖర్జీ ఏక్ దేశ్‌మే దో ప్రధాన్ దో నిశాన్,దో విధాన్ నహీ చలేగా. నహీ చెలాగా. అంటూ ఆర్టికల్ 370 ను రద్దు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని జనసంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జమ్మూ కశ్మీర్‌ను భారతదేశంతో సంపూర్ణంగా కలిపే మహాయజ్ఞంలో సమిధగా ఆహుతయ్యారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య ప్రణవభక్త సమాజం అధ్యక్షులు నరసింహ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్,అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ బీట్కూరి సిద్దేశ్వర్,జయానంద రెడ్డి,జి రాజు నరేష్ పుల్లారెడ్డి జైపాల్ రెడ్డి,అశోక్,సతీష్,రవీందర్ రెడ్డి,బాలకృష్ణ,విమల్ శర్మ అమృత శ్రీను వినోద్ ముఖేష్,బిలాదర్,రాంబాబు,సాదేవ్ రెడ్డి,కే రాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలు..



**కామారెడ్డి,జూలై 06(సూర్యరేఖ)** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఆదివారం సెలవు దినం కావడంతో ప్రజలందరూ ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి తమ ఇష్ట దైవాలను దర్శించుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చండీ మంత్రాలయంలో సత్సంగ కార్యక్రమం నిర్వహించారు.లింగాపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రామారెడ్డి మండల కేంద్రంలో వెలసిన శ్రీకాలభైరవ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దక్షిణ కాశిగా పేరున్న భిక్కనూర్ మండల కేంద్రంలోని సిద్ధరామేశ్వర దేవస్థానంలో ప్రత్యేక అర్చనలు,అభిషేకాలు చేశారు పంచముఖ హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కృష్ణాజివాడి శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు.సంతాయిపేట శివాలయంలో ప్రత్యేక అర్చనలు చేశారు.బాన్సువాడ జిల్లా కేంద్రంలో శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆషాడ మాసం శుద్ధ ఏకాదశి జులై 6 అత్యంత పవిత్రమైనది.ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి తిథి కావడంవల్ల తొలి ఏకాదశిగా పిలుస్తారు. శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజు కావున భక్తులు ఈరోజు ఉపవాసం ఉండి విష్ణువుని పూజిస్తే మోక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. తొలి ఏకాదశి ఉపవాస దీక్ష చేసేవారు ఉదయమే నిద్ర లేచి ఇంటిని శుభ్రం చేసుకుని స్నానం ఆచరించి విష్ణుమూర్తి ఫోటో విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించు కొని పూజలు చేశారు.

## నేడు రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటన



**కామారెడ్డి,జులై06(సూర్య రేఖ)** రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు.జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు- పిట్లం రోడ్,తిమ్మనగర్ వద్ద రూ.4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 12.10 గంటలకు బిచ్కుంద నుంచి డోంగ్లి వరకు రూ.13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.మధ్యాహ్నం 12.30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు,జిల్లా ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులతో కలిసి పబ్లిక్ మీటింగ్ లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్,పలువురు జిల్లా ఉన్నతాధికారుతో జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారు.మధ్యాహ్నం 1.45 గంటలకు ఇటీవల అకాలమరణం చెందిన సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.

## అంజయ్య ముదిరాజ్ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**శంషాబాద్, జులై06 (సూర్యరేఖ)** శంషాబాద్ పరిధిలోని ఘాన్సీమియాగూడలో పార్టీ సీనియర్ నాయకుడు రామ్ నాథ్ కు పితృవియోగం అయ్యింది. దివంగత అంజయ్య ముదిరాజ్ దశదిన కర్మను ఘాన్సీమియాగూడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన దశదిన కర్మలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పరామర్శించారు.

సూర్య

సోమవారం 7 జూలై 2025

# సంఘటితంగా దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని సమరశీల ఐక్యతను చాటుదాం





సమ్మెకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..

**మందమర్రి,జులై 06(సూర్రేఖ)** ఈ నెల 9న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెలో కార్మికుల ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ సంఘటితంగా సమ్మెలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికుల ఐక్యతను చూపించాలని సిఐటియు అనుబంధ కోల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ పిలుపునిచ్చారు.జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి,ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి వడ్లకొండ ఐలయ్య,ల ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని అల్లి రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు.రామకృష్ణాపూర్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ రామకృష్ణాపూర్ కార్మిక కాలనీల గుండా మందమర్రి మార్కెట్ కార్మిక కాలనీల నుండి యూనియన్ కార్యాలయం వరకు చేపట్టారు.ఈ సందర్భంగా రాజేందర్ వెంకటస్వామి,లు మాట్లాడుతూ...కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులకు చెంప పెట్టులా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే సవరించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీ కరణను నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు.పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఆయుధమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. రైతులకు కనీసం మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని వారు కోరారు.బొగ్గు గనులు లేకపోతే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని,పట్టణ వర్తక వ్యాపారులు సమ్మెపై ఆలోచించుకొని బందుకు మద్దతు తెలుపాలన్నారు.మరోవైపు పని గంటల పెంపును వ్యతిరేకిస్తు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతుండగా బిజెపి ప్రభుత్వం తీర్పు బాటలోనే రాష్ట్రంలోని ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం మేమేం తక్కువ కాదన్నట్లుగా 10 గంటలకు వరకు పనిచేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు.పని గంటల పెంపును ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని వారు స్పష్టం చేశారు. మరో వైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు మండిపడ్డారు. మందమరి బస్టాండ్ బ్రిడ్జి వద్ద కాంట్రాక్టు కార్మికుల సంఘం బైక్ ర్యాలీ చేరుకొని జులై 9సమ్మెతో కార్మిక వర్గం శక్తిని చాటుదామని పలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోరుక వెంకటేష్,నాగవల్లి శ్రీధర్ నామాని సురేష్ పసునూటి శ్రీకాంత్ లింగాల రమేష్,కవ్వ చైతన్యరెడ్డి సత్యనారాయణ మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్ అమీర్ శ్రీనివాస్ నవీన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి





అంబేద్కర్ చౌరస్తా,కాంటా చౌరస్తా వద్ద పోస్టర్ ను విడుదల చేసిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు

**బెల్లంపల్లి,జులై06(సూర్య రేఖ)** నాలుగు లేబర్ కోడ్ల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ నిరుద్యోగులకు ఉద్యోగాలు,సమాన పనికి సమాన వేతనాలకై కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనాలని,కార్మికవర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలకు తోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు.ఇవి పారిశ్రామిక వేత్తలకు కార్పొరేట్ సంస్థలకు కార్మికవర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడిందన్నారు.నాలుగు లేబర్ కోడుల రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపివేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని,తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని,తదితర 17 డిమాండ్లతో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు.బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు.ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే,ఇన్సూరెన్స్,పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ,ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు.ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు.దేశంలో 80% శాతం ఉన్న కార్మికవర్గాన్ని పారిశ్రామిక వేతలకు,కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు.నాలుగు లేబర్ కోడుల రద్దు,దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ,ఉద్యోగ భద్రత,వేతనాల పెరుగుదల ఉపాధి దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో బొగ్గు గని కార్మికులు,కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిజిఎల్ బికేఎస్,టీజేఎల్ బికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా,టిఎన్ టియూసి రాష్ట్ర కార్యదర్శి టి.మణి రామ్ సింగ్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,నీరటి రాజన్న,ఎస్ జికేఎస్ రాష్ట్ర కన్వీనర్ ఏ.మహేందర్,టియుసిఐ జిల్లా కన్వీనర్ గోగర్ల శంకర్,టిఎన్ టియుసి నాయకులు మేకల రాజన్న,బొల్లు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి..

రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్



**రాజేంద్రనగర్,జులై06(సూర్యరేఖ)** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని నేటి యువత ఆదర్శంగా తీసుకొని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ ఎన్‌పీపీటీఐ చౌరస్తాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ,హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడని గుర్తు చేశారు.హిందూ మహాసభ,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ,జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా నిలిచారన్నారు.కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కోల్‌కత్తాలోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెసు వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించాడన్నారు.స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశాడని,1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని జనసంఘ్ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.ఆయన నేటి యువతకు ఆదర్శనీయుడని కొనియాడారు.కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ముదిరాజ్,కోరని సదానంద్,హరికిషన్ జి,సోల్కరెడ్డి కోరాని క్రాంతి,బాబూరావు,వనితరెడ్డి,బండారి బాలకృష్ణ పద్మావతి మల్లేష్టి వెంకటేష్,తిరుమల్లేష్,శ్రీనివాస్ రెడ్డి,రవికాంత్,వేణుగోపాల్ విజయ్ యాదవ్,కవిత,రాజశేఖర్ రెడ్డి,పవన్,నాయకులు పాల్గొన్నారు.

## సిరూర్ గ్రామంలో ఘనంగా పీర్ల పండగ

డప్పు కళాకారులకు మజ్జ నేర్పిన పంతులుకు ఘనంగా సన్మానించిన ముదిరాజ్ షాపురం శివకుమార్





**అందోల్,జులై06(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామంలో ధూమ్ ధాం ఆట పాటలతో డప్పు వాళ్లకు మజ్జ నేర్పిన పంతులుకు ముదిరాజ్ షాపురం శివకుమార్ ఘనంగా సన్మానించారు. అలాగే శివరాజ్ కు పల్లెలో జరిగే పండుగలు చాలా ఇష్టం శివకుమార్ కులమతాలకు అతీతంగా అందరితో స్నేహబంధం గ్రామంలోని ప్రతి వ్యక్తికీ శివ ముదిరాజ్ ఆంటే మంచి మనసున్న మనిషిగా గుర్తింపు దూల మజ్జ ఆడుతూ పీర్లను గ్రామంలోని పురవిధుల గుండా భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా అట పాటలతో కులమతలకు అతితంగా అందరూ గ్రామ ప్రజలు కలిసి మెలసి ఏ చిన్న సమస్య రాకుంట గ్రామంలోని పీర్ల దర్గా వద్ద డప్పు కళాకారులకు మరియు వారితో పాటు పండగకు మజ్జ నేర్పిన పంతులుకు షాపురం శివకుమార్ ఘనంగా శాలువాతో సన్మానించి ఇలాగే ప్రతి సంవత్సరం అన్నా దమ్ముల వలే కలిసి మెలసి పండుగలు జరుపుకోవాలని,పండుగకు సహకరించిన గ్రామ ప్రజలకు యువకులకు సోదరా సోదరిమణులకు కుల బందువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు..

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

మారుమోగిన శివనామస్మరణం

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు




**రాజేంద్రనగర్,జూలై06 (సూర్యరేఖ)**తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంల్లోని ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి.భక్తి పారవశ్యంతో పులకించిపోయాయి. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.పవిత్రమైన ఈ రోజున శ్రీమహావిష్ణువును దర్శించుకోవడం,ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని,అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు.ఈ నమ్మకంతోనే వేలాది మంది భక్తులు తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.ఆలయ ప్రాంగణాలు “గోవిందా.. గోవిందా..” నామస్మరణతో మార్మోగిపోయాయి. రాజేంద్రనగర్ టిఎన్జీవోస్ కాలనీ, హైదరాబాద్ బంజారాహిల్స్ లో కొలువైన వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.తొలి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే సర్వశుభాలు కలుగుతాయని అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.ఈ పవిత్ర దినాన విష్ణువును ఆరాధించి, ఉపవాసం ఉండటం వల్ల భక్తులు ఆశీర్వాదాలను పొందుతారని ఆధ్యాత్మిక పురోగతి సాధిస్తారని నమ్మకం.భక్తుల రద్దీని దృ ఉంచుకొని దేవస్థానం పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది.దేవస్థానం ప్రాంగణంలో ప్రసాద వితరణ వంటివి ఏర్పాటు చేసి,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## జాతీయస్థాయి అండర్ 18 రగ్బీ పోటీలకు మెదక్ జిల్లా నుండి ఏడుగురు ఎంపిక



**చేగుంట,జూలై06(సూర్యరేఖ)** : సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 18 బాలబాలికల రగ్బీ పోటీల సెలక్షన్స్ లో మెదక్ జిల్లా నుండి ఏడుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు.ఎంపికైన వారిలో చేగుంట మండల కేంద్రంలోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన నందిని,దీపిక,సంపూర్ణ,స్టాండ్ బైగా అంకిత ఉన్నారు.బాలుర విభాగంలో తూప్రాన్ లోని బాలుర గురుకుల కళాశాల చెందిన విష్ణు శ్రీ చరణ్,రాకేష్,ఉండదా కార్తీక్ స్టాండ్ బైగా సెలెక్ట్ అయ్యాడు.బాలికల పోటీలు ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని,అలాగే బాలురు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు డెహ్రాడూన్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా టీంకు కోచులుగా నవీన్,రంగీలా వ్యవహరించారు.మెదక్ జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికైనందుకు చేగుంట స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ సుమతి రజిత తూప్రాన్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్,కళాశాల ప్రిన్సిపల్ తారాసింగ్ హర్షం వ్యక్తం చేశారు.



## మెగాఫోన్ పట్టిన 'కేరాఫ్ కంచరపాలెం' నిర్మాత.. ఇంట్రెస్టింగ్‌గా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' టీజర్

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి ఇప్పుడు మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా మారింది. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కొత్తపల్లిలో ఒకప్పుడు దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహారిస్తుండగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %ఒ% ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా జూలై 18న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వెండితెరకు పరిచయం చేస్తుండగా.. రవీంద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు.

## 20 ఏళ్లకే హీరోయిన్‌గా ఎంట్రీ.. 40 ఏళ్ల బాలీవుడ్ స్టార్‌తో సినిమా..

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ మూవీ దురంధర్ సంజయ్ దత్, ఆర్.మాధవన్, అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా కీలక పాత్రల్లో నటించారు. నేడు (జూలై 6) రణ్‌వీర్ బర్త్‌డే సందర్భంగా దురంధర్ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. ఇందులో హీరో మాస్ అవతార్‌లో కనిపించాడు. అలాగే ఓ హీరోయిన్‌ను ఎత్తుకుని తిప్పుతూ కనిపించాడు.

చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా..

ఆ హీరోయిన్ మరెవరో కాదు.. చైల్డ్ ఆర్టిస్ట్ సారా అర్జున్. ప్రముఖ నటుడు రాజ్ అర్జున్ కూతురే సారా. సౌత్‌లో బాలనటిగా ఎన్నో సినిమాలు చేసిన ఆమె.. దురంధర్‌తో హీరోయిన్‌గా వెండితెరపై ఎంట్రీ ఇస్తోంది. ఈమె తెలుగులో దాగుడుమూత దండాకోర్ చిత్రంలో రాజేంద్రప్రసాద్ మనవరాలిగా నటించింది. నాన్న మూవీలో విక్రమ్ కూతురిగా మెప్పించింది. తమిళ, హిందీ భాషల్లో పలు చిత్రాలు చేసింది. పొన్నియన్ సెల్వన్ మూవీలో ఐశ్వర్యరాయ్ చిన్ననాటి పాత్రలో మెరిసింది.

20 ఏళ్ల ఏజ్ గ్యాప్

చైల్డ్ ఆర్టిస్ట్‌గా బోలెడంత పాపులారిటీ సంపాదించిన సారా.. అప్పుడే హీరోయిన్‌గా మారడంతో సినీప్రియులు ఆశ్చర్యపోతున్నారు. అందులోనూ 40 ఏళ్ల రణ్‌వీర్‌తో 20 ఏళ్ల సారా కలిసి నటించడంపై అప్పుడే చర్చ మొదలైంది. వీళ్లిద్దరూ జంటగా నటించారా? లేదంటే ఏదైనా మిషన్ కోసం ఇలా కలిశారా? అన్నది క్లారిటీ రావాల్సి ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ సినిమా డిసెంబర్ 5న విడుదల కానుంది. అదే రోజు ప్రభాస్ ది రాజాసాబ్ మూవీ రిలీజ్ అవుతుండటం గమనార్హం.





## 'లక్కీ భాస్కర్' సీక్వెల్ చేస్తా: వెంకీ అట్లూరి

**హైదరాబాద్:** దుల్కర్ సల్మాన్ హీరోగా దర్శకుడు వెంకీ అట్లూరి రూపొందించిన చిత్రం 'లక్కీ భాస్కర్' బ్యాంకింగ్ సెక్టార్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం గతేడాది విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్ తీసే ఆలోచనలో ఉన్నట్లు వెంకీ అట్లూరి తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'లక్కీ భాస్కర్'కు తప్పకుండా సీక్వెల్ ఉంటుందన్నారు. సీక్వెల్‌కు సంబంధించిన ఇతర వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. 'లక్కీ భాస్కర్' విజయం తర్వాత సూర్య హీరోగా వెంకీ కొత్త సినిమా రూపొందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా అధికారికంగా ప్రారంభమైంది. సూర్య 46వ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈ సినిమాపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "లక్కీ భాస్కర్' సక్సెస్ అయ్యాక బయోపిక్స్ చేయాలని పలువురు నిర్మాతలు నన్ను సంప్రదించారు. కానీ, నాకు మాత్రం వాటిని తెరకెక్కించడం ఇష్టం లేదు. అదే విధంగా థ్రిల్లర్, పీరియాడిక్ చిత్రాలు రూపొందించాలనే ఆసక్తి లేదు. కుటుంబం మొత్తం కలిసి కూర్చొని చూసేలా అందమైన కుటుంబ కథా చిత్రాలను చేయాలనిపించింది. అందుకు అనుగుణంగానే ఇప్పుడు సినిమా చేస్తున్నా" అని అన్నారు. సూర్యకు తాను వీరాభిమానిని అని అన్నారు. సూర్యకు తాను రెండు, మూడు కథలు చెప్పానని.. అందులో నుంచి ఆయన ఒక స్టోరీ ఎంచుకున్నారని తెలిపారు. ఇది పూర్తిగా కుటుంబ కథా చిత్రమన్నారు. తెలుగు, తమిళ భాషల్లో నిర్మితం కానున్న ఈ సినిమా వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు రానుంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మమితా బైజు (%మీుఎత్ష్టు దీుఅయబ%) కథానాయిక. రవీనా టాండన్, రాధిక కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## నాకొక ఐడెంటిటీ ఇచ్చారు.. స్టేజ్‌పై సమంత ఎమోషనల్



ఇంటర్నెట్‌డెస్క్: నటి సమంత తానా వేడుకల్లో పాల్గొన్నారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమ పట్ల భావోద్వేగానికి గురయ్యారు. "తానా వేడుకల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు పట్టిందంటే నమ్మలేకపోతున్నా. ప్రతి ఏడాది తానా, ఇక్కడ ఉన్న తెలుగువారి గురించి వింటూనే ఉంటాను. నా తొలి చిత్రం 'ఏమాయ చేసావె' నుంచి నన్ను మీ మనిషిలా భావించారు. నాపై ప్రేమను చూపించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు ఇన్ని ఏళ్లు పట్టింది" అంటూ శిరస్సు వంచి నమస్కారం చేశారు. "కెరీర్ పరంగా ముఖ్యమైన దశలో ఉన్నాను. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించా. నిర్మాతగా 'శుభం'తో తొలి అడుగు వేశా. నార్త్ అమెరికాకు చెందిన తెలుగువారు మా చిత్రాన్ని ఎంతగానో మెచ్చుకున్నారు. మంచి ఫలితాన్ని అందించారు. జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఏదైనా తప్పు చేసినా.. మీరు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. అందుకు గర్వపడుతున్నా. ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా, ఏ పరిశ్రమలో పనిచేసినా.. 'తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా?' అనే ఆలోచిస్తాను. ఇన్నేళ్ల ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు. మీరు నాకొక ఐడెంటిటీ, కుటుంబాన్ని ఇచ్చారు. 'ఓబేబీ' మిలియన్ డాలర్ క్లబ్‌లోకి చేరడం మీవల్లే సాధ్యమైంది. ప్రాంతాలను బట్టి మీరు నాకు దూరంగా ఉండొచ్చు.. కానీ మీరెప్పటికీ నా మనసులోనే ఉంటారు" అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్నారు.

## అడివి శేష్ 'డెకాయిట్' షూటింగ్‌లో జాయిన్ అయిన మృణాల్ ఠాకూర్



టాలీవుడ్ యువ నటుడు అడివి శేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్. షానీల్ డియో దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. ఈ సినిమాను హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తుండగా.. ఇటీవలే విడుదలైన సినిమా పవర్-ప్యాక్డ్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. అయితే ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో నటి మృణాల్ ఠాకూర్ జాయిన్ అయ్యింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రకటించారు. ప్రస్తుత షెడ్యూల్‌లో మేకర్స్ అడివి శేష్, మృణాల్ ఠాకూర్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, అనురాగ్ కశ్యప్, కామక్షి భాస్కర్ల వంటి ప్రముఖ నటులు కూడా భాగమయ్యారు. ఈ సినిమాకు అడివి శేష్ మరియు షానీల్ డియో సంయుక్తంగా కథ, స్క్రీన్‌ప్లే అందించారు. సుప్రియ యార్లగడ్డ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,